


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 104, పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## తెలంగాణ విద్యార్థులకు

# యూకే స్కాలర్‌షిప్స్

### సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటీష్ హైకమిషనర్ భేటీ

- తెలంగాణ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్స్‌కు బ్రిటన్ అంగీకారం
- రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సుముఖత
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానం
- వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బ్రిటీష్ హైకమిషనర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి మేరకు, విద్య, ఇతర రంగాల్లో సహకారం అందించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ తాజాగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిని కలుసుకుని ఈ విషయంపై చర్చించారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై ఇరువురూ అంగీకారానికి వచ్చారు.

#### చెవెనింగ్ స్కాలర్‌షిప్‌లు..

యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ అంతర్జాతీయ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలో తెలంగాణ విద్యార్థులకు కూడా అవకాశం కల్పించనున్నారు. కో-ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్‌లను మెరిట్ విద్యార్థులకు అందించడానికి బ్రిటిష్ హైకమిషనర్ అంగీకరించారు. ఈ స్కాలర్‌షిప్‌ల ద్వారా తెలంగాణ విద్యార్థులు యూకేలోని ప్రముఖ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. తెలంగాణలో కొత్తగా రూపొందించనున్న విద్యా విధానం గురించి కూడా ముఖ్యమంత్రి బ్రిటిష్ హైకమిషనర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమీ సలహాదారు నళిని రఘురామన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

#### మూసీ నది అభివృద్ధి..

హైదరాబాద్‌లోని మూసీ నదిని పునరుద్ధరించే ప్రాజెక్టులో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దీని పట్ల హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఇది హైదరాబాద్ నగరాభివృద్ధికి ఒక ముఖ్యమైన ప్రాజెక్టుగా భావిస్తున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనువైన రంగాలను గుర్తించి, వాటిలో బ్రిటిష్ కంపెనీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సీఎం కోరారు. ముఖ్యంగా జీసీసీ (గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్), ఫార్మా, నాలెడ్జ్ సెంటర్లు, వివిధ అకాడమీల వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. హైదరాబాద్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు

2లో..

## హైడ్రోజన్ బాంబ్

# పేల్చిన రాహుల్

### కర్నాటకలో మరో భారీ ఓట్ల చోరీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గతంలో కర్నాటక, మహారాష్ట్రలో ఓట్ల చోరీ ఎలా జరిగిందో వివరాలు బయటపెట్టిన లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం మరో బాంబు పేల్చారు. గతంలోనే తాను హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానని ప్రకటించిన రాహుల్, అన్నట్లుగానే మరో ఓట్ల చోరీని బయటపెట్టారు. అదీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటకలోనే. రాష్ట్రంలోని అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఫేక్ లాగిన్ లను వాడి ఓట్లను ఎలా తొలగించారో రాహుల్ గాంధీ బయటపెట్టారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో 2023లో జరిగిన ఎన్నికలను ప్రధాన ఉదాహరణగా చూపిస్తూ రాహుల్ గాంధీ దేశంలో క్రమబద్ధమైన ఓట్ల చోరీ ఎలా జరుగుతుందో ఇవాళ మరోసారి ఆధారాలతో సహా బయటపెట్టారు. సాఫ్ట్‌వేర్ తారుమారు, నకిలీ దరఖాస్తుల ద్వారా ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగిస్తున్నారని ఆయన

2లో..

## జీఎస్టీ 2.0..

# ప్రజలకు ఇది పండుగ బోనస్

### - జీఎస్టీ 2.0కు మద్దతుగా అసెంబ్లీ తీర్మానం

- జీఎస్టీ సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్ అని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ముందుగానే వచ్చిన దసరా, దీపావళి బోనస్ అని వ్యాఖ్య
- 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను శ్లాబులోకి వస్తాయని వెల్లడి
- నిర్మాణ రంగం, వ్యవసాయం, ఆరోగ్య బీమా రంగాలకు భారీ ఊరట
- సంస్కరణల ప్రయోజనాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి ప్రభుత్వం యోచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్రం తాజాగా జీఎస్టీ స్లాబ్ రేట్లలో చేసిన మార్పుల్ని స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ ఇవాళ ఓ తీర్మానం చేసింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన తీర్మానానికి ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. దీంతో జీఎస్టీ-2.0 సంస్కరణల్ని స్వాగతిస్తూ

2లో..

# కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి కల్లోలం



### - రాజగోపాల్ రెడ్డి ఇరుక్కున్నారా.? ఇరుక్కుపోయారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్టైలే వేరు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏం మాట్లాడినా కుండబద్దలు కొట్టినట్లే ఉంటుంది. అవతలి వ్యక్తి ఎంతటి పెద్దవారైనా సరే తాను అనుకున్నది చెప్పేస్తారంతే. అందుకే ఆయన నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఇకపోతే గత కొన్ని రోజులుగా తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌పైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంత్రి పదవి

2లో..

## నేపాల్ నూతన ప్రధానికి

# మోదీ ఫోన్

### - అండగా ఉంటామని హామీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా

2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్‌లోకి

# ఈడీ ఎంట్రీ

- ఏపీ, తెలంగాణ సహా 5 రాష్ట్రాల్లో విస్తృత సోదాలు
- మొత్తం 20 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు
- నిందితుల సంస్థలు, కార్యాలయాలే లక్ష్యంగా దాడులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని

2లో..

# ఆందోళనలకు సిద్ధం కండి

### - క్యాడర్‌కు జగన్ పిలుపు

- పేదల ఇళ్ల పట్టాల రద్దు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు
- రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలను వెనక్కి తీసుకునే అధికారం ఎవరిచ్చారని సూటి ప్రశ్న
- తమ హయాంలో 31 లక్షల పట్టాలిస్తే, ఇప్పుడు వాటిని లాక్కుంటున్నారని ఆరోపణ
- మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని నిలదీత



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

2లో..

# ప్రజల సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయం

### - రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు
### - గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని ధ్వజం



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని ఆమె అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆమె విమర్శించారు. భారీ వర్షాలకు

2లో..

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

- చెరువులను తలపిస్తున్న రోడ్లు
- ముసారంబాగ్ బ్రిడ్జి మూసివేత
- భారీగా ట్రాఫిక్ జామ్


2లో..



## పాక్‌పై అర్ధరాత్రి దాడికి అసలు కారణం ఇదే

### - ఆపరేషన్ సిందూర్ పై కీలక విషయాలు వెల్లడించిన సీడీఎస్

2లో..



# బీజేపీపై తీవ్ర అసంతృప్తి

### - ఈటల రాజేందర్ రాజీనామాకు సిద్ధం.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీలో మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు ఊపిరి ఆడటం లేదని సన్నిహితులు చెబుతున్నారు. కమలం పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. అందుకే పదే పదే ఆత్మగౌరవం, ప్రజలు, పదవులు, గడిపోచలు అనే కామెంట్స్ తరచూ వినిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా అధినాయకత్వంతో విభేదాలు వచ్చినట్టు ఇలాంటి కామెంట్స్ చేసిన విషయాన్ని ఆయన్ని దగ్గరగా గమనించిన వ్యక్తులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అలాంటి కామెంట్స్ ఈ మధ్య తరచూ చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి వచ్చిన ఉపఎన్నికల్లో విజయం సాధించిన ఈటల రాజేందర్ పరపతి బీజేపీలో

2లో..

# ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి

### - కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్
- పదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందని ఆరోపణ
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లకే పరిమితమయ్యారని విమర్శ



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముందు తన ఇంటిని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికిన ఆయన, రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. "నీకు విజన్ ఉందా? మీ నాన్నకు ఉందా? అన్నది తెలుసుకో.

2లో..

## తెలంగాణ విద్యార్థులకు యూకే స్కాలర్‌షిప్స్‌కు అంగీకారం

ఒక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగంలో యూకే సహకారం మరింత కీలకంగా మారనుంది.

### ఇతర కీలక అంశాలు..

అడ్మిషన్లు, సౌకర్యాలు యూకేలోని విశ్వవిద్యాలయాలు తెలంగాణ విద్యార్థుల కోసం అడ్మిషన్ల ప్రక్రియను హైదరాబాద్ నుంచే నిర్వహించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ అందించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. ఈ సమావేశం తెలంగాణ, యూకే మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్య, పెట్టుబడుల రంగాల్లో కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## హైడ్రోజన్ బాంబ్ పేల్చిన రాహుల్

ఆరోపించారు. ఇందులో మైనారిటీలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు.అలంద్ కర్ణాటకలోని ఒక నియోజకవర్గమని, ఇక్కడ ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 2023 ఎన్నికల్లో అలంద్‌లో తొలగించబడిన మొత్తం ఓట్ల సంఖ్య తమకు తెలియదని, అవి 6,018 కంటే చాలా ఎక్కువని తెలిపారు. కానీ ఎవరో ఆ 6,018 ఓట్లను తొలగిస్తూ పట్టుబడ్డారన్నారు. అలాగే అది యాదృచ్ఛికంగా దొరికింది తెలిపారు. ఓ మహిళ తమ మామ పేరు జాబితాలో కనిపించకుండా పోయినప్పుడు బూత్ స్థాయి అధికారి ఒకరు పొరపాటున ఆ ఓటు తొలగింపును చూసిన తర్వాత ట్యాంపరింగ్ ఎలా బయటపడిందో రాహుల్ వివరించారు. ఆమె మామ ఓటును ఎవరు తొలగించారో ఆమె తనిఖీ చేసిందని, అది పొరుగువారి ఓటు అని ఆమె తెలుసుకుందని వెల్లడించారు. ఆమె తన పొరుగువారిని అడిగిందని, కానీ తాను ఏ ఓటును తొలగించలేదని వారు చెప్పారన్నారు. ఓటును తొలగించిన వ్యక్తికి లేదా ఓటు తొలగించబడిన వ్యక్తికి ఇది తెలియదన్నారు. వేరే ఏదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓటును తొలగించిందన్నారు.ఈ ఓట్ల తొలగింపులు మానవ తప్పిదాలు కావని, వివిధ రాష్ట్రాల నుండి సాఫ్ట్‌వేర్, మొబైల్ నంబర్‌లను పెద్ద ఎత్తున పనిచేసేలా దోపిడీ చేసే కేంద్రీకృత, ఆటోమేటెడ్ పథకం అని రాహుల్ ఆరోపించారు.ఒక సాఫ్ట్‌వేర్ బూత్‌లోని మొదటి పేరును ఎంచుకుని, ఓట్లను తొలగించడానికి దాన్ని ఉపయోగిస్తోందన్నారు. బూత్‌లోని మొదటి ఓటరు దరఖాస్తుదారుడేనని నిర్ధారించుకోవడానికి ఎవరో ఒక ఆటోమేటెడ్ ప్రోగ్రామ్‌ను అమలు చేశారని ఆరోపించారు. అదే వ్యక్తి రాష్ట్రం వెలుపల నుండి సెల్ ఫోన్‌లను తీసుకొని దరఖాస్తును దాఖలు చేయడానికి వాటిని ఉపయోగించారన్నారు. ఇది సిబ్బంది స్థాయిలో జరిగేదన్నారు. ఈ ఆపరేషన్ ప్రత్యేకంగా కాంగ్రెస్ కోటలను లక్ష్యంగా చేసుకుందని, ఓట్ల చోరీ జరిగిన టాప్ 10 బూత్‌లు కాంగ్రెస్ కంచుకోటలని ప్రాంతాలని తెలిపారు. 2018లో కాంగ్రెస్ 10 బూత్‌లలో 8 గెలిచిందని, ఇది యాదృచ్ఛికం కాదని వెల్లడించారు. ఇది ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్ అని రాహుల్ తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఓటు దొంగలను కాపాడుతున్నారని, ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతున్నారని ఆరోపించారు.కర్ణాటకలోని దర్యాప్తు సంస్థలు ఈ ఆపరేషన్ మూలాన్ని బహిర్గతం చేసే ప్రాథమిక డిజిటల్ లీడ్‌ల కోసం ఈసీని పదేపదే అడిగాయని, కానీ ఆ అభ్యర్థనలను ఆయన పట్టించుకోలేదన్నారు.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్

జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి కల్లోలం

ఇస్తామని ఆశచూపి పార్టీలోకి తీసుకున్నారని ఇప్పటి వరకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వడం లేదంటూ ఆయన కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పార్టీపైనా సీఎం రేవంత్ రెడ్డిపైనా మాటలతూటాలు పేల్చుతూ తెలంగాణ రాజకీయాల్లో అగ్గిరాజేస్తున్నారు. ఇటీవల కాలంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారుతున్నారంటూ వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. అసలు రాజగోపాల్ రెడ్డి మనసులో ఏముందో ఓసారి తెలుసుకుందాం.

### అక్కసు నుంచి వివరణ వరకు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కోమటిరెడ్డి ఫ్యామిలీ గురించి తెలియనివారు ఉండరు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విభజిత తెలంగాణ రాష్ట్రంలో కూడా రాజకీయాల్లో కోమటిరెడ్డి ఫ్యామిలీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ ఫ్యామిలీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారశైలి డిఫరెంట్‌గా ఉంది. రాజకీయాల్లో దూకుడుగా వ్యవహరిస్తారు. ఏది ఉన్నా మొహమాటం లేకుండా కుండబద్దలుకొడతారు. అవతలి వ్యక్తి ఎవరైనా సరే తన స్టైల్లో వెళ్లిపోతుంటారు. కాంగ్రెస్ నుంచి బీజేపీకి బీజేపీ నుంచి మళ్లీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సంగతి తెలిసిందే. సొంత పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చి పార్టీ లోకి తీసుకువచ్చారు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పదవి రాలేదు. విస్తరణలోనైనా చోటు దక్కుతుందేమోనని ఎదురుచూసినప్పటికీ బెర్త్ కన్ఫర్మ్ కాలేదు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఆ అసహనంలో విమర్శలు సైతం ఘాటుగా చేస్తున్నారు. దీంతో మంత్రి పదవి రాలేదనే దానిపై తాను అక్కసు వెళ్లగక్కుతుంటే పార్టీ మారుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ ప్రచారం మొదలైంది. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిస్థితి గందరగోళంగా తయారైంది. చివరికి తాను పార్టీ లైన్ దాటలేదంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

### గిట్టని వ్యక్తులు నాపై దుష్ప్రచారం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మార్పు అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీ మారుతున్నానని కొత్త పార్టీ పెట్టబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదు అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు.'నేనేదో కొత్త పార్టీ పెడుతున్నట్లు, పదవికి రాజీనామా చేస్తున్నట్లు పుకార్లు పుట్టిస్తున్నారు.

అవన్నీ కేవలం నిరాధారం. నేనంటే గిట్టని వ్యక్తులు కొందరు సోషల్ మీడియాలో నా ఇమేజ్ తగ్గించే విధంగా ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నారు'అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. అవన్నీ అవాస్తవాలు అని ప్రజలు ఎవరూ నమ్మవద్దు అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. నాకు ఏదో మంత్రి పదవి రాకపోవడం వల్ల ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు.

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ప్రశ్నించింది నేనే

గుంటూరులో ఒక ప్రైవేట్ ప్రోగ్రాంకు వెళ్తుంటే అక్కడ ఏదో వైఎస్ జగన్?ను కలుస్తానని ఇంకా ఏదేదో ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మొదటిసారి అసెంబ్లీలో ప్రశ్నించిన వ్యక్తిని నేనేనని కానీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నేను సమర్థిస్తున్నట్లు ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నారంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు.

ఇప్పటి వరకు ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేశానే తప్ప ప్రభుత్వానికి గానీ అటు పార్టీకి గానీ ఎలాంటి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడలేదు అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు.

### మా కుటుంబం కాంగ్రెస్ కుటుంబం

కాంగ్రెస్ పార్టీ అంటేనే తనకు ఎంతో గౌరవం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు.తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కుటుబం అని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ పార్టీ నుంచే తాను ఎంపీగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే తనకు ఎంతో అభిమానమని, వారి నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని పునరుద్ఘాటించారు. ఇలాంటి నిరాధారమైన ప్రచారాలను నమ్మి గందరగోళానికి గురికావొద్దని తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు.

## జీఎస్టీ 2.0.. ప్రజలకు ఇది పండుగ బోనస్

దేశంలో తొలిసారి తీర్మానం చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ప్రజలకు, దేశ ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేలా సంస్కరణలు తెచ్చిన ప్రధానికి ఏపీ అసెంబ్లీ ధన్యవాదాలు తెలిపింది. జీఎస్టీ–2.0 రూపకల్పనలో తన వంతు పాత్ర పోషించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నూ అభినందించింది. అసెంబ్లీలో జీఎస్టీ తీర్మానంపై చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు. గతంలో సీఎస్టీ, వ్యాట్ లాంటి సంక్లిష్టమైన పన్నుల వ్యవస్థ ఉండేదని, 17 రకాల పన్నులు , 13 రకాల సెస్సులు సర్ ఛార్జీలు ఉండేవని బాబు తెలిపారు. ఒక ఉత్పత్తికి అనుబంధ ఉత్పత్తులు వచ్చినా పన్నులు వేసే పరిస్థితి ఉండేదని,140 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా జీఎస్టీలో రెండు స్లాబులతో సంస్కరణలు తీసుకువచ్చిందని తెలిపారు.రెండు శ్లాబులతో పన్నుల వ్యవస్థను మరింత సరళతరం చేశారన్నారు. ప్రభుత్వానికి ఆదాయం వస్తే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు.నెక్స్ జెన్ జీఎస్టీ అమలు దేశంలో ఓ గేమ్ చేంజర్ అన్నారు. సంపద సృష్టించని వారికి సంక్షేమం చేసే అధికారం లేదన్నారు. కేంద్రం తీసుకువచ్చిన ఈ సంస్కరణలతో ముందుగానే దీపావళి, దసరా పండుగల బోనస్ ఇచ్చారని, 99 శాతం మేర వస్తువులన్నీ 5 శాతం పన్ను పరిధిలోకే వచ్చాయన్నారు. పేద మధ్యతరగతి అందరికీ లబ్ది కలుగుతుందన్నారు. దీంతో పన్ను చెల్లింపు దారుల సంఖ్య 1.51 కోట్లకు పెరిగిందన్నారు. అలాగే జీఎస్టీ వసూల్లు 22 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. వన్ నేషన్–వన్ ట్యాక్స్ అనే విధానం సక్రమంగా అమలు కావటం వల్ల ప్రయోజనం చేకూరుతోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెక్స్ జెన్ రిఫార్మ్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా డబుల్ డిజిట్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ ఉంటుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వచ్చిన ప్రయోజనాలను ప్రజలందరికీ చేరువ చేసే బాధ్యత అందరం తీసుకోవాలన్నారు. నిత్యావసర వస్తువులు సబ్బులు, టూత్ పేస్టు, షాంపూలు, నెయ్యి లాంటి వస్తువులన్నీ 5 శాతానికి వచ్చాయన్నారు. ఏసీలు, ఫ్రిడ్జ్ ల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయన్నారు. జీవిత భీమా, ఆరోగ్య బీమాలకు కూడా జీఎస్టీ సున్నా శాతానికి వెళ్లిందన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.750 కోట్ల వరకూ ఏపీకి ఆదా అవుతుందని చంద్రబాబు తెలిపారు. అగ్రిటెక్ యంత్రాలకు కూడా గణనీయంగా పన్ను తగ్గిందని, రైతులకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే వస్తువుల ధరలు కూడా 5 శాతం శ్లాబ్ లోకి వచ్చాయన్నారు. నిర్మాణ రంగం పుంజుకుంటుందని, సాధారణ ప్రజలు కూడా వినియోగించుకునేలా ఎలక్ట్రానిక్స్ వస్తువులపై జీఎస్టీ తగ్గిందని సీఎం వివరించారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఈ జీఎస్టీ ప్రయోజనాలు దక్కాలని, చిట్ట చివరి వ్యక్తికి కూడా ఈ అంశాలు తెలియాలని సూచించారు.

## ఏపీ లిక్కర్ స్కామ్‌లోకి ఈడీ ఎంట్రీ

వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది.ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే ఈడీ వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019–2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్బీసీఎల్) నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీఎస్బీసీఎల్ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని సిట్ తెలిపింది. 3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాపులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

## ఆందోళనలకు సిద్ధం కండి

ఇది పేదలకు ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి ఉన్నవాటిని లాక్కునే 'రద్దుల ప్రభుత్వం'%% అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?" అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు. లబ్ధిదారులకు అందించిన ఆర్థిక చేయూత గురించి కూడా జగన్ ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 1.8 లక్షల సాయానికి అదనంగా, తమ ప్రభుత్వం అనేక విధాలుగా ఆదుకుందని చెప్పారు. సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకే అందించి, ఉచితంగా ఇసుక సరఫరా చేసి, పావలా వడ్డీకే రుణాలు ఇప్పించి ప్రతి ఇంటి నిర్మాణానికి అండగా నిలిచామని గుర్తుచేశారు. కేవలం ఇళ్లు కట్టడమే కాకుండా, ఆ కాలనీలలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ. 3,555 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తమ హయాంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి టీడీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే 'సామాజిక అసమతుల్యత' వస్తుందంటూ కోర్టుల ద్వారా స్టేలు తెచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇళ్లు కట్టని స్థలాలను వెనక్కి తీసుకుని, వాటిని ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల కోసం కేటాయిస్తామని ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పేదల పక్షాన న్యాయపోరాటం చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలకు దిగుతామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## పాక్‌పై అర్ధరాత్రి దాడికి అసలు కారణం ఇదే

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్‌పై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో తొలి దాడిని అర్ధరాత్రి సమయంలో నిర్వహించడానికి గల కారణాన్ని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. సామాన్య పౌరులకు ఎలాంటి హాని జరగకూడదన్న ఏకైక ఉద్దేశంతోనే ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం జార?ండ్‌లోని రాంచీలో పాఠశాల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సామాన్య పౌరుల ప్రాణనష్టాన్ని నివారించేందుకే మే 7వ తేదీన అర్ధరాత్రి 1 గంటకు తొలి దాడి జరిపాం" అని తెలిపారు. రాత్రివేళ సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించడానికి ప్రత్యేక నైపుణ్యాలు, ప్రయత్నాలు అవసరమవుతాయని ఆయన వివరించారు.ఈ ఏడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిస్పందనగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలు, సైనిక మౌలిక సదుపాయాలపై భారత్ ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఇంకా మాట్లాడుతూ, సైన్యంలో బంధుప్రీతికి ఎంతమాత్రం తావులేదని అన్నారు. "దేశానికి సేవ చేయాలన్నా, దేశవిదేశాలు చుట్టి రావాలన్నా మీరు సైన్యంలో చేరాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి అందించడమే ధ్యేయం

దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. బుధవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే. అయితే గురువారం కూడా నగరంలో మధ్యాహ్నం తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరాయి. నాలాలు పొంగిపోర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై నీరు నిలవడంతో ఆయా మార్గాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో పలు మార్గాల్లో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చాలా చోట్ల వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.భారీ వర్షం కురుస్తున్న సమయంలో పలువురు ద్విచక్ర వాహనదారులు మెట్రో పిల్లర్ల కింద ఆగిపోయారు. ఇది కూడా కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లకు దారితీసింది. దీంతో ఆఫీసుల నుంచి బయలుదేరేవారు కాస్తా వర్షం తగ్గిన తర్వాత రోడ్ల మీదకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే, రానున్న రెండు గంటలు హైదరాబాద్‌లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇక, భారీ వర్షంతో పెద్ద ఎత్తున రోడ్లపైకి నీరు చేరడంతో నానల్ నగర్ ఎక్స్ రోడ్, మెహదీపట్నం బస్ స్టాప్, సరోజిని దేవి హాస్పిటల్, ఎన్‌ఎండీసీ, మాసబ్ ట్యాంక్ ఫ్లైఓవర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉందని, వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయిని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇక, మూసీ నది పొంగిపొర్లుతున్నందున ముసారాంబాగ్ వంతెనను అధికారులు మూసివేశారు. ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గంగా గోల్నాకా వంతెనను ఉపయోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. మలక్‌పేటలోని అక్షయ హోటల్ వద్ద నీరు నిలిచిపోవడం వల్ల వాహనాల కదలిక నెమ్మదిగా ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా సిబ్బంది నీటిని తొలగించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

## బీజేపీపై తీవ్ర అసంతృప్తి

బాగానే నడిచింది. మొన్నటి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నాయకుల పేర్లు పరిశీలించినప్పుడు కూడా ఆయన పేరు ప్రస్తావనకు వచ్చింది. ఒకానొక దశలో ఈటలే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కాబోతున్నారని ప్రచారం కూడా జరిగిపోయింది. ఆయన ప్రధానమంత్రితో భేటీ కావడంతో ఆ ప్రచారం నిజమని కూడా వార్తలు వచ్చాయి. సడెన్‌గా ఎవరూ ఊహించని రామచంద్రరావును బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌గా చేశారు. దీంతో ఒక్కసారిగా ఈటల శిబిరంలో నిరాశ అలుముకుంది. దీనికి తోడు ఆయన ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తున్నారనే ప్రచారం ఆయన వర్గంలో గట్టిగా వినిపిస్తోంది. దీనికి తోడు ఆయన కోవర్టుగా ముద్రించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే నియోజకవర్గం నుంచి దూరం చేసే పనులను ప్రత్యర్థులు చేస్తున్నారని సన్నిహితులు వాపోతున్నారు. కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత ఈటల పార్టీలో కష్టాలు మరింత ఎక్కువయ్యాయనే మాట పదే పదే వినిపిస్తోంది. క్రమంగా పార్టీకి దూరంగా జరుగుతున్నారనే వాదనకు బలం చేకూరే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. సెప్టెంబర్ 17న కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ఈటలకు అవమానం జరిగిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాజ్‌నాథ్‌ను కలిసేందుకు ఒక పాస్ అడిగినట్టు తెలుస్తోంది. ఇచ్చేందుకు పార్టీ ముఖ్యులు అంగీకరించలేదని బోగట్టా. ఆ పాస్ ఇవ్వకపోవడంతో అక్కడి నుంచి కోపంగా లేచి వెళ్లిపోయేందుకు సిద్ధమైనట్టు సన్నిహితులు చెబుతున్నారు. వెంటనే అక్కడే ఉన్న కొందరు ఆయన్ని శాంతిపజేసి పరిస్థితి చక్కదిద్దారని అంటున్నారు. ఈ మధ్య ఫామ్‌హౌస్‌తో తన నియోజకవర్గంలో కలిసిన కార్యకర్తలను ఉద్దేశించి చేసిన కామెంట్స్ మాదిరిగానే గురువారం కూడా ఆత్మగౌరవం, పదవులకు రాజీనామాపై మాట్లాడారు. కోరిన పదవులు దక్కపోయినా బాధపడబోమని కానీ ఆత్మగౌరవం లేకపోతే కచ్చితంగా కొట్లాడాతామని హెచ్చరించారు. ఉద్యమ సమయంలో పదవులను గడ్డిపోచల్లాగా వదిలేశామని గుర్తు చేశారు. 20 ఏళ్లలో ఎవరైనా నాలుగుసార్లు ఎమ్మెల్యే అవుతారని కానీ తాను మాత్రం 7 సార్లు ఎమ్మెల్యే అయ్యానని రాజీనామాల విషయాన్ని ప్రస్తావించారు.అధ్యక్ష పదవి ఇవ్వకపోయినా కనీస గౌరవం దక్కడం లేదన్న అసంతృప్తితో ఈ కామెంట్స్ చేశారని అంటున్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూనే పార్టీలో తనను అవమానిస్తున్న వాళ్లకు, బీజేపీ అధినాయకత్వానికి సంకేతాలు ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే" మనం నిన్న(సెప్టెంబర్ 17) ఎగురవేసుకున్న జాతీయ జెండా తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తు చేసింది. దేశంతో పాటు మనకు స్వతంత్రం రాలేదని, దానికోసం మన పూర్వీకులు పడ్డ కష్టం భావితరాలకు అందించడమే నిన్న వేడుకల లక్ష్యం. అభివృద్ధి కావాలా ? ఆత్మగౌరవం కావాలా అంటే ముందు కోరుకొనేది ఆత్మగౌరవం, స్వయం పాలన.. కానీ ఆనాడు అది లేకుండే. ఆత్మగౌరవం కోల్పోయిన తరువాత వచ్చే ఏ పదవైనా గడ్డి పోచతో సమానం. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే పదవిని గడ్డి పోచలాగా విసిరి వేసినం. ఇరవై ఏళ్ళల్లో 4 సార్లు ఎమ్మెల్యే కావాల్సింది 7 సార్లు అయ్యాం. మాకు ఆత్మగౌరవం, స్వయంపాలన కావాలని కొట్లాడినం." అని అన్నారు.

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి

మూడున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల నాటికి నువ్వు అమెరికాలో ఉంటావో, ఇండియాలో ఉంటావో కూడా ప్రజలకు సందేహంగా ఉంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. "ప్రతి సంవత్సరం లక్ష ఇళ్లు కట్టినా, పదేళ్లలో పది లక్షల పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరేది. కానీ గత ప్రభుత్వం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల కమీషన్లపైనే దృష్టి పెట్టింది తప్ప పేదల గృహ నిర్మాణాన్ని పట్టించుకోలేదు" అని ఆయన ఆరోపించారు. పాము కోరల్లో విషం ఉన్నట్టు, బీఆర్‌ఎస్ నేతలు ఒళ్లంతా విషం నింపుకుని తిరుగుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే బీఆర్‌ఎస్‌ను తిరస్కరించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తగిన బుద్ధి చెబుతారని పొంగులేటి జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీపీసీసీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వికలాంగుడి ఆర్తనాదం

### ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

ఆసిఫాబాద్,: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, జన్కపూర్ గ్రామానికి చెందిన దేగల రవీందర్ అనే వికలాంగుడు, కిడ్నీ వ్యాధితో హైదరాబాద్‌లోని అగస్త్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. రెండు కాళ్లు చలించని స్థితిలో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రవీందర్, వైద్య ఖర్చులు చెల్లించలేక ఆపన్నహస్తం కోసం సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశాడు. వికలాంగుల సంఘాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాడు.

## యూరియా కొరత లేకుండా చూడలని తహశీల్దారుకు వినతి

సిర్పూర్, : కౌటాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం గిర్దావర్ దిలీప్ కు వినతిపత్రం అందించారు. యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు కోరారు. యూరియా కోసం రైతులు గత కొన్ని రోజులుగా వ్యవసాయ మార్కెట్ వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని, త్వరగా వారికి యూరియాను అందించాలని విజ్ఞప్తి చేశారు.

## రాజన్న గుడిలో హుండీ ఆదాయం లెక్కింపు

వేములవాడ, : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం జరిగింది. భక్తులు, అధికారులతో పాటు సిబ్బందిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి, సీసీ కెమెరాల పర్యవేక్షణలో, పటిష్ట భద్రత నడుమ ఈ లెక్కింపును నిర్వహించారు. ఆలయ ఈవో రమాదేవి ఈ వివరాలను వెల్లడించారు.

# భోజనం చేసిన వెంటనే యోగా చేస్తే..!

యోగికి ఎటువంటి వ్యాధి లేనట్లుగా, యోగా చేసేవారి ఆరోగ్యానికి ఏ ఢోకా ఉండదని చెబుతున్నారు నిపుణులు. యోగాతో పాటు, ఆహారానికి కూడా మంచి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎలా ఉండాలి? ఆహారం తినడానికి, యోగా చేయడానికి మధ్య ఎంత సమయం ఉండాలి? ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీ కార్యకలాపాల్లో శారీరక వ్యాయామాన్ని భాగం చేసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా చిన్నపాటి యోగాసనాలు ఆరోగ్యానికి చెప్పలేనంత మేలు చేస్తాయి. యోగా శరీర వశ్యతను పెంచడంలో సహాయపడటమే కాకుండా, మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. యోగికి ఎటువంటి వ్యాధి లేనట్లుగా, యోగా చేసేవారి ఆరోగ్యానికి ఏ ఢోకా ఉండదని చెబుతున్నారు నిపుణులు. యోగాతో పాటు, ఆహారానికి కూడా మంచి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎలా ఉండాలి? ఆహారం తినడానికి, యోగా చేయడానికి మధ్య ఎంత సమయం ఉండాలి? అనే విషయాల గురించి సీనియర్ డైటీషియన్, డయాబెటిస్ నిపుణుడు డాక్టర్ నిషా జైన్ మాట్లాడుతూ.. యోగా చేయడానికి ముందు మీ కడుపు సాధ్యమైనంత వరకు ఖాళీగా ఉండాలని అన్నారు. భోజనానికి, యోగాకు మధ్య కనీసం 8 నుంచి 10 గంటల గ్యాప్ నిర్వహించడం మంచిదని సూచించారు. సాయంత్రం త్వరగా భోజనం తినవచ్చు. ఆ తర్వాత ఆ మరుసటి రోజు ఉదయం పూట యోగా క్షేమంగా చేయవచ్చు. అయితే పగటిపూట యోగా చేస్తుంటే మాత్రం తినడానికి, యోగాకి మధ్య కనీసం 1 గంట గ్యాప్ అవసరమని చెప్పారు. అంటే భోజనం తిన్న 1 గంటలోపు యోగా చేయకుండా ఉండాలని అంటున్నారు. యోగా చేసే ముందు తేలికైన ఆహారాలు తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యోగా చేసే ముందు గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ, అరటిపండ్లు, ఆపిల్స్ తినవచ్చు. నట్స్, డ్రైఫ్రూట్స్ వంటి ఆహారాలు తినవచ్చు. ఈ ఆహారాలు శరీరంలో నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. ఇది యోగా సమయంలో శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది కూడా. ముఖ్యంగా యోగా చేసే ముందు వేయించిన లేదా కారంగా ఉండే ఆహారాన్ని పూర్తిగా మానేయడం మంచిది. ఇది కడుపు ఉబ్బరం,



కడుపులో భారమైన అనుభూతి, వికారం వంటి లక్షణాలను కలిగిస్తుంది. యోగా చేసిన 30 నిమిషాల తర్వాత పుష్కలంగా నీరు తాగాలి. ఇది శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేస్తుంది. దీనితో పాటు, కొబ్బరి నీరు లేదా నిమ్మకాయ నీరు కూడా తాగవచ్చు. అలాగే యోగా తర్వాత ప్రోటీన్ ఆహారాలు కూడా తీసుకోవచ్చు. ఇందుకోసం ఉడికించిన గుడ్లు తినవచ్చు.

## ఖాళీ కడుపుతో బెండకాయ
# నీరు తాగితే..?



మనకు సులభంగా దొరికే కూరగాయల్లో బెండకాయ ఒకటి. ఇది మన వంటకాల్లో తరచుగా వాడతాం. తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలు ఉన్న బెండకాయ నీళ్లు ఆరోగ్యానికి చాలా మంచివని నిపుణులు చెబుతున్నారు. బెండకాయను రాత్రి నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరానికి చాలా మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ దీన్ని ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎవరు తాగాలి, ఎవరు తాగకూడదు అన్నదానిపై పూర్తి అవగాహన ఉండాలి. బెండకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి లాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బెండకాయలో గ్లూకోజ్ను శరీరం తీసుకోకుండా తగ్గించే గుణం ఉంది. ఇది షుగర్ను అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండెకు రక్షణ ఇస్తాయి. రక్తనాళాల్లో వాపు తగ్గి గుండె సంబంధిత సమస్యల నుంచి కాపాడుతుంది. బెండకాయలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ %ఖ% లాంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి ఎముకలు గట్టిగా అయ్యేలా చేస్తాయి. ఈ నీళ్లు తాగిన తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీని వల్ల ఆకలి తగ్గి ఎక్కువ ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. దాంతో బరువు అదుపులో ఉంటుంది. బెండకాయలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల చర్మ సమస్యలు తగ్గుతాయి. ముడతలు, మొటిమలు తగ్గడంలో సాయపడతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. వాంతులు, గ్యాస్, కడుపు ఉబ్బరం.. ఎక్కువ ఫైబర్ వల్ల కొందరికి అజీర్తి లాంటి ఇబ్బందులు రావచ్చు. అలర్జీ వచ్చే అవకాశం.. కొందరు బెండకాయకు అలర్జీ కలిగి ఉంటారు. అలాంటి వారు ఈ నీటిని తాగకూడదు. ఫ్రక్టోజ్ వల్ల అసౌకర్యం.. బెండకాయలో ఉండే ఫ్రక్టోజ్ వల్ల కొందరికి గ్యాస్, అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు జాగ్రత్త.. ఇందులో ఉండే ఆక్సలేట్ పదార్థం రాళ్లు ఏర్పడటానికి కారణం అవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

బెండకాయ నీళ్ల తయారీ విధానం: ఐదు తాజా బెండకాయలు తీసుకోండి. వాటి చివర్లు కట్ చేసి మధ్యలో చీల్చండి. వీటిని రెండు గ్లాసుల నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయం ముక్కలను తీసివేసి ఆ నీటిని ఖాళీ కడుపుతో తాగండి. బెండకాయ నీళ్లు సహజంగా ఆరోగ్యాన్ని పెంచే ఒక మంచి మార్గం. కానీ దీన్ని రోజూ తీసుకునే ముందు మీ ఆరోగ్య పరిస్థితులను ఆలోచించుకోండి. అవసరమైతే డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

## ఈ అలవాట్లు ఉంటే
# పాతిక ఏళ్లకే వృద్ధాప్యం..



కొంత మంది పాతికేళ్లకే నలభై ఏళ్ల మాదిరి కనిపిస్తుంటారు. ముఖ్యంగా అబ్బాయిల్లో ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. నిజానికి.. మన రోజువారీ ఆహార అలవాట్లు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు. అంతేకాదు వృద్ధాప్యానికి కూడా ఈ అలవాట్లే కారణమవుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన రోజువారీ ఆహార అలవాట్లు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యానికి కారణమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏమి తింటారు అనే దాని నుంచి స్ట్రెస్ని ఎలా ఎదుర్కొంటారు అనే దాని వరకు.. అన్ని అంశాలు మీ వయస్సు ఎంత వేగంగా క్షీణిస్తుందో నిర్ణయించగలవట. అలాగే ఈ అలవాట్లు దీర్ఘకాలిక ఆరోగ్యంపై కూడా పెద్ద ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు. ధూమపానం: వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేసే విషయంలో ధూమపానం అత్యంత హానికరమైన అలవాట్లలో ఒకటి. ఇది చర్మం స్థితిస్థాపకతను దెబ్బతీస్తుంది. ఇది రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. ముడతలు, నిస్తేజమైన చర్మానికి దారితీస్తుంది. ఇది కాలేయంతో సహా మొత్తం శరీర ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. మద్యం సేవించడం: అధికంగా మద్యం సేవించడం వల్ల వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయి. మద్యం చర్మాన్ని డీహైడ్రేట్ చేస్తుంది. వాపుకు కారణమవుతుంది. అధికంగా మద్యం సేవించడం వల్ల కాలక్రమేణా కాలేయ పనితీరు దెబ్బతింటుంది. అధిక వేడి: విటమిన్ డి కోసం సూర్యరశ్మి చాలా అవసరం. అయినప్పటికీ.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య సూర్యరశ్మిని నివారించడం మంచిది. ఎందుకంటే ఇది చర్మం వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది. సన్ స్క్రీన్ ఉపయోగించకపోతే, చర్మాన్ని సూర్య రశ్మి నుంచి కాపాడుకోవడానికి రక్షణ దుస్తులు ధరించకపోతే సూర్యరశ్మి వల్ల మచ్చలు, సన్నని గీతలు, ముడతలు చర్మంపై ఏర్పడి వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీర్ఘకాలిక నిర్జలీకరణం: సరైన హైడ్రేషన్.. అంటే తగినంత నీరు తాగకపోతే డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల చర్మం పొడిబారి, పొలుసులుగా మారి నిర్జీవంగా కనిపిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర తీసుకోవడం: చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు జీవక్రియను ప్రభావితం చేయడమే కాకుండా చర్మ సమస్యలు, వాపుకు కూడా కారణమవుతాయి.


ఇది చర్మం జీవం కోల్పోవడం, ముడతలు వంటి వృద్ధాప్య అకాల సంకేతాలకు దారితీస్తుంది. ఒత్తిడి: వృద్ధాప్యానికి ఒత్తిడి ప్రధాన కారణం. దీర్ఘకాలిక ఒత్తిడి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. నిద్రను ప్రభావితం చేస్తుంది. ముఖంపై మచ్చలు లేదా కళ్ళ కింద నల్లటి వలయాలకు దారితీస్తుంది. ఒత్తిడిని నిర్వహించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి "భ్రమరి ప్రాణాయామం" చేయడం మంచి మార్గం.

## ఉదయాన్నే ఈ తెల్లటి
# రసం తాగి చూడండి..



ప్రతి రోజు ఉదయం ఒక గ్లాసు తెల్ల గుమ్మడికాయ రసం తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. చాలా మంది ఉదయాన్నే కాఫీ, టీ తాగుతారు. వాటికి బదులు ఈ సహజ రసం తీసుకుంటే శరీరానికి మేలు చేస్తుంది. మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. తెల్ల గుమ్మడికాయలో చాలా పోషకాలు ఉంటాయి. ఇవి నరాలకు శక్తిని ఇస్తాయి. మెదడును ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడుతాయి. దాంతో ఉదయాన్నే ఈ రసం తాగితే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన లేకుండా రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఈ రసం మూత్రపిండాలకు ఎంతో మేలు చేస్తుంది. మూత్రంలో వచ్చే ఇన్ ఫెక్షన్లు, మూత్రంలో రక్తం రావడం, పైల్స్ వల్ల రక్తం పోవడం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. తెల్ల గుమ్మడికాయ రసం చల్లగా ఉంటుంది. శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. అల్సర్ తో బాధపడేవారు తెల్ల గుమ్మడికాయ రసాన్ని తేనెతో కలిపి ఉదయం తాగితే కడుపు లోపల గాయాలు త్వరగా తగ్గుతాయి. కడుపులోని పురుగులను బయటకు పంపిస్తుంది. కొత్త ఇన్ ఫెక్షన్లు రాకుండా ఆపుతుంది. బరువు తగ్గాలని అనుకునే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. రోజూ ఉదయం ఈ రసం తాగడం వల్ల శరీరంలోని అదనపు నీరు బయటకు పోతుంది. ఇది బరువు తగ్గించడమే కాకుండా.. శరీరాన్ని తేలికగా, శక్తివంతంగా ఉంచుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారికి కూడా ఇది చాలా మంచిది. ఈ రసం తాగితే శరీరం చల్లబడుతుంది. తేమగా మారుతుంది. వేసవిలో వేడి సమస్యలతో బాధపడే వారికి ఇది మంచి పరిష్కారం. తెల్ల గుమ్మడికాయ రసాన్ని తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం తాగితే రక్తం శుభ్రపడుతుంది. ఇది శరీరం లోపల అవయవాలకు సాయపడుతుంది. రక్తం కారడాన్ని నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. ఈ గుమ్మడికాయలో విటమిన్ బి, సి, కాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఫైబర్, ఐరన్, నీరు ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అవసరమైన ముఖ్యమైన పదార్థాలు. ప్రతి ఉదయం ఒక గ్లాసు తెల్ల గుమ్మడికాయ జ్యూస్ తాగడం మన శరీరానికి, మనసుకు చాలా మంచిది. ఇది ఒక చిన్న అలవాటు. కానీ దీని వల్ల చాలా గొప్ప ఫలితాలు ఉంటాయి.

# చియా సీడ్స్,
# నల్లఎండు ద్రాక్ష
## కలిపి నానపెట్టిన నీటితో ఇన్ని లాభాలా..?



వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. నల్ల ఎండుద్రాక్ష, చియా సీడ్స్ కలిపి తయారు చేసిన వాటర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర మరియు ప్రోటీన్ కలిగి ఉంటాయి, ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

# జ్వరానికి అసలు కారణం ఏంటి..?

మన శరీరానికి చాలా రకాల ఇన్ ఫెక్షన్లు వస్తాయి. వాటిలో ముఖ్యంగా వైరస్ లు, బ్యాక్టీరియా వల్ల వచ్చేవి ఎక్కువగా ఉంటాయి. ఒక వ్యక్తిని పరీక్ష చేసిన తర్వాత డాక్టర్ ఇది వైరల్ ఫీవర్ అని చెప్పడం మనం తరచూ వింటాం. కానీ అది వైరస్ వల్ల వచ్చిందని ఎలా అర్థం చేసుకోవాలి..? బ్యాక్టీరియా వల్ల వచ్చిందా లేదా వైరస్ వల్ల వచ్చిందా అని ఎలా తెలుసుకోవాలి..? ఈ రెండింటి మధ్య తేడాలు తెలుసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. వైరస్ లు, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు ఈ రెండు జబ్బులు సూక్ష్మజీవుల వల్ల వస్తాయి. కానీ అవి శరీరంపై పని చేసే విధానం వేరుగా ఉంటుంది. బ్యాక్టీరియా అనేది సొంతంగా బతకగల ఒకే కణం జీవి. కొన్ని రకాల బ్యాక్టీరియా శరీరానికి హానికరం కావు. కానీ కొన్ని రకాల బ్యాక్టీరియా జబ్బులు కలిగిస్తాయి. ఉదాహరణకు టీబీ (ట్యూబర్క్యులోసిస్), యూరినరీ ట్రాక్ట్ ఇన్ ఫెక్షన్లు, గొంతు నొప్పి లాంటివి ఈ రకానికి చెందుతాయి. ఇవి యాంటీబయోటిక్ మందులతో నయం అవుతాయి. వైరస్ లు చాలా చిన్న జీవులు. ఇవి శరీరంలోకి వెళ్ళిన తర్వాత మంచి కణాలను ఆక్రమించి పెరుగుతాయి. వాటి వల్ల జలుబు, దగ్గు, జ్వరం, కోవిడ్ లాంటి జబ్బులు వస్తాయి. వైరల్ ఇన్ ఫెక్షన్ కు యాంటీబయోటిక్స్ పని చేయవు. వైరల్, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లకు కొన్ని లక్షణాలు ఒకేలా కనిపించవచ్చు. ఉదాహరణకు జ్వరం, గొంతు నొప్పి, అలసట, ఒళ్ళు నొప్పులు రెండింటిలోనూ రావచ్చు. కానీ వైరల్ ఇన్ ఫెక్షన్లు సాధారణంగా నెమ్మదిగా వస్తూ 5 నుంచి 10 రోజుల్లో తగ్గిపోతాయి. అయితే బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్లు రోజురోజుకూ తీవ్రంగా మారతాయి. వాటిని వదిలేస్తే ఇతర శరీర భాగాలకు వ్యాపించే ప్రమాదం ఉంటుంది. చాలా సార్లు డాక్టర్లు లక్షణాలను చూసి చెబుతారు. అయితే కచ్చితంగా తెలుసుకోవాలంటే రక్త పరీక్ష, మూత్ర పరీక్ష లాంటివి అవసరం. కొన్నిసార్లు గొంతు స్రావాన్ని కూడా చూడాలి. కొన్ని వైరల్ జబ్బులు పొక్కులు లాగా కనిపిస్తాయి.. ఉదాహరణకు ఆటలమ్మ, అమ్మవారు లాంటివి. కానీ కొన్నింటిని గుర్తించడానికి టెస్టులు అవసరం.. ఉదాహరణకు కోవిడ్, హెపటైటిస్.



చికిత్స పూర్తిగా జబ్బుకు కారణాన్ని బట్టి నిర్ణయించాలి. వైరస్ వల్ల వచ్చిన ఇన్ ఫెక్షన్ లకు ఎక్కువగా విశ్రాంతి, ద్రవ పదార్థాలు తీసుకోవడం, కొన్ని ఉపశమనం ఇచ్చే మందులు వాడటమే చేస్తారు. బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్లు అయితే డాక్టర్ సూచన మేరకు యాంటీబయోటిక్స్ తీసుకోవాలి. కానీ వాటిని అనవసరంగా వాడకూడదు. అది రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. అలాగే జాగ్రత్తలు తీసుకోవడం వల్ల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండు రకాల జబ్బులను కొన్ని సాధారణ జాగ్రత్తలతో ఆపవచ్చు. జబ్బుతో ఉన్నవారికి దూరంగా ఉండడం. గోరువెచ్చని నీళ్లు తాగడం. చేతులు కడగకుండా ముఖాన్ని తాకకూడదు. మాస్క్ వాడటం, శుభ్రత పాటించడం ముఖ్యమైనవి. వైరల్, బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్ల లక్షణాలు కొంతవరకు ఒకేలా కనిపించినా.. చికిత్స పూర్తిగా వేరుగా ఉంటుంది. సరైన పరీక్షల ద్వారానే సరైన వైద్యం అందుతుంది. అందుకే మనం జాగ్రత్తగా ఉండి.. ఏ లక్షణాలు కనిపించినా డాక్టర్లను కలిసి కారణాన్ని కచ్చితంగా తెలుసుకొని చికిత్స తీసుకోవాలి.

## పట్టణ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణ కేంద్రంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో విప్ స్వయంగా హాజరై కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**- 58 కిలోల కేక్ ప్రత్యేక ఆకర్షణ**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలో విప్ ఆది శ్రీనివాస్ 58వ జన్మదినాన్ని పురస్కరించుకొని 58 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం గజమాలతో ఘనంగా సన్మానం జరగగా, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ వీధి మార్కెట్ సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి విప్ ఆది శ్రీనివాస్ అందిస్తున్న సేవలు ప్రత్యేకమైనదని గుర్తిస్తూ, కనికరపు రాకేష్ "విప్ ఆది శ్రీనివాస్ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకొచ్చారు. ఆయన సేవలు నిరంతరంగా కొనసాగాలని మనందరికీ ఆకాంక్ష" అని తెలిపారు.

## విద్యానగర్ రామాలయం ఎదురు వీధిలో కొండచిలువ కలకలం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల విద్యానగర్ రామాలయం ఎదురు వీధిలో కొండచిలువ కలకలం చేసింది. స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. దాదాపు 10 అడుగుల పొడుగున్న కొండచిలువను పాములు పట్టే వాళ్ళు వచ్చి పట్టుకొని చంపేశారని తెలిపారు చివరికి స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

మానకొండూరు, : వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిప్పాపూర్ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విలేకరులపై అక్రమ కేసులు: అఖిలపక్ష పార్టీల ఆగ్రహం

ఖమ్మం, : ఖమ్మం నల్లమల్ల గిరి ప్రసాద్ భవన్‌లో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేసే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని ఖండించారు. తక్షణమే కేసులు ఎత్తివేయాలని, లేనియెడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పగడాల నాగరాజు, బార్ అసోసియేషన్ సభ్యుడు బిచ్చల తిరుమలరావు కూడా ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. సీసీ ఫుటేజ్

పినపాక, : పినపాక మండలం ఐలాపురం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం సీసీ కెమెరాల్లో రికార్డయింది. అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మణుగూరుకు చెందిన పాల్వంచ సురేష్ మృతి చెందారు. ఆయన మేనకోడలు అంజలికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ప్రమాద దృశ్యాలను సీసీ కెమెరాల్లో పరిశీలిస్తున్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు, అరెస్టులను ఖండించాలి

మధిర, : ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులపై పోలీస్ కేసులు, అక్రమ అరెస్టులను ఖండించాలని గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ, ఇటీవల జిల్లాకు చెందిన జర్నలిస్టు సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు, లైవ్ టెక్నీషియన్‌లపై అక్రమ కేసు బనాయించడం దారుణమని, కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు.

## గ్రామదేవతల ప్రతిష్టా మహోత్సవానికి చైర్మన్‌కు ఆహ్వానం

సత్తుపల్లి, : సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో విజయదశమి పర్వదినాన గ్రామదేవతలు, గణపతి, సుబ్రమణ్య పరివార దేవతామూర్తులు, బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ మహోత్సవానికి హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు గురువారం టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబును కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ ప్రతిష్టా మహోత్సవం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# అక్రమ నిర్మాణాలకు అండగా బోడుప్పల్ మున్సిపల్ అధికారులు

**7వ డివిజన్ హుడా లక్ష్మి నగర్ కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు**

**అక్రమాలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధులు**

**కమిషనర్ స్పందించకుంటే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం**

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతికి అడ్డాగా మారింది**

**అధికారులు లంచాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు**



మేడిపల్లి (ప్రశ్న న్యూస్) మేడిపల్లి మండలంలో బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీసర్ కమిషనర్ పట్టించుకోవడంలేదని మల్లేపల్లి శివ ఆరోపించారు. అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే లేదని బోడుప్పల్ కార్పొరేషన్ 7వ డివిజన్ హుడా లక్ష్మీ నగర్ కాలనీలో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు, చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ అధికారులు, మూడు నెలలుగ అక్రమ నిర్మాణాలు కడుతున్న పట్టించుకోరు అయినా అటువైపు వెళ్ళని అటువైపు చూడని అధికారులు, నిర్మాణంలో ఉండగా ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికార కమిషనర్ అధికార దృష్టికి తీసుకువచ్చిన చర్యలు ఫలితం శూన్యంగా మారాయి. మళ్లీ పునరవృతం చేయగా మళ్లీ ఫిర్యాదు చేసిన నిర్మాణం జోరుగా సాగుతున్న పట్టించుకోని అధికారులు అటువైపు తొంగి చూడని అధికారులు .పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు అని తెలంగాణ ఎస్ సి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మల్లేపల్లి శివ ఆరోపించారు. అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానిక కోరుతున్నారు. ప్రజలు ఎన్నో ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా డాగ్స్ షెడ్డు కడుతున్నారు. ఇదే కాదు అన్ని డివిజన్లలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. కానీ వాటిని నియంత్రించే అధికారులు అమ్ముడుపోయారని ఆరోపించారు. కొన్ని డివిజన్లలో మాజీ ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇచ్చి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని గమనార్హం. ఇటీవల, పీర్జాదిగూడ పరిధిలోని ,7వ డివిజన్‌లో గత రెండు వారాలుగా భారీ అక్రమ షెడ్ నిర్మించారు. ఎవరైనా తనిఖీ చేయాలనుకుంటే అడ్డుగా కుక్కల్ని ఎదురుగా పంపిస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా రెండు వారాలుగా షెడ్ నిర్మిస్తున్నారని శివ మండిపడ్డారు. ఈ షెడ్ నిర్మాణలకు బాధ్యతలు మాజీ ప్రతినిధులే నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత జరుగుతున్న



అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు, కమిషనర్ ఆపలేకపోవడం విచారకరం. అక్రమంగా నిర్మిస్తున్న ఈ భారీ షెడ్ ను మున్సిపాలిటీ అధికారులు డబ్బులు ఇస్తే చాలు మాటలు విని ప్రోత్సహిస్తారా.? లేక కూల్చివేస్తారా అనేది ఇంకా తేలాల్సి ఉంది.అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల



పుట్టుకొస్తున్న కమిషనర్ స్పందించి కూల్చివేతలు చేయకపోవడం అనేక అనుమానాలకు తగిస్తుందన్నారు లంచాల ముసుగులో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై

వెంటనే చర్యలు తీసుకోవాలని తీసుకోలని లేనిపక్షంలో మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా చేస్తామని తెలంగాణ ఎస్ సి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మల్లేపల్లి శివ డిమాండ్ చేశారు

# విశ్వకర్మల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా

**- సుడా చైర్మన్ : కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- విశ్వకర్మ సంప్రదాయాలు యువతకు ఆదర్శంగా నిలవాలి**

**- విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు : చెల్లోజు రాజు**

**- కరీంనగర్‌లో ఘనంగా శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం**





కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, తదితరులు హాజరై తీర్థప్రసాత వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ " విశ్వకర్మల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని,ప్రజా ప్రభుత్వం దృష్టికి ఈ మహోత్సవం ఔన్నత్యాన్ని తీసుకెళ్లి మరింత నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తాను. రాబోయే కాలంలో మరింత గొప్పగా ఈ యజ్ఞం జరగడానికి సహకరిస్తాను" అని హామీ ఇచ్చారు.అనంతరం విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు మాట్లాడుతూ, "విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం మన సమాజ ఐక్యతకు ప్రతీక. యువత ఈ మహోత్సవాల ద్వారా తమ సంప్రదాయాలు,ఆచారాలను తెలుసుకొని ముందుకు సాగాలి. సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి, అర్బన్ అధ్యక్షులు గర్రెపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చెల్లోజు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా రోజు రాకేష్, శ్రీరామోజు రవీంద్ర చారి, పాములపర్తి రవీంద్ర చారి, శ్రీమంతుల సదా శ్రీ, ఎర్రోజు హయాగ్రీవ చారి, మాజీ అధ్యక్షులు ఉకంటి ఓంకార్, మాజీ కార్పొరేటర్లు గొట్టముక్కల ఉమారాణి వెంకటరమణ, నాంపల్లి శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ కుల బంధువులు, చౌదరి సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కాకతీయ యూనివర్సిటీలో జాబ్ మేళా..!

వరంగల్ ఈస్ట్,: కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రేపు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం తెలిపారు. ఈ మేళాలో అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ డా.రహమాన్ కూడా పాల్గొన్నారు.

## నర్సంపేటలో 69వ జోనల్ సెలక్షన్ మీట్ ప్రారంభం

నర్సంపేట, : నర్సంపేట పట్టణంలో 69వ జోనల్ లెవెల్ సెలక్షన్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంలో క్రీడల పాత్రను ఆయన వివరించారు. ఆటల ద్వారా శారీరక-మానసిక అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## గార్లగడ్డ తండా లంబాడి జేఏసీ కొత్త కమిటీ ఏకగ్రీవం



వర్ధన్నపేట, : నర్సంపేట నియోజకవర్గంలో గార్లగడ్డ తండా గ్రామ లంబాడి జేఏసీ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశాల మేరకు, బానోతు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో బానోతు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షుడిగా, అజ్మీర రాజు నాయక్ ఉపాధ్యక్షుడిగా, వీరన్న నాయక్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా, గౌరవ సలహాదారులుగా మరికొంతమంది బాధ్యతలు స్వీకరించారు.

## చెత్త పేరుకుపోయిన మున్సిపల్ సిబ్బంది పట్టించుకోలేదు

నర్సంపేట, : నర్సంపేట పట్టణంలోని 21వ వార్డులో చెత్త పేరుకుపోయినా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా మూసుకుపోయిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను వేడుకున్నారు.

## ప్రభుత్వ బ్యాంకులు సురక్షితం, సేవలు సద్వినియోగం చేసుకోండి

మంచిర్యాల,: జన్నారం మండలంలోని రోటిగూడా గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రమోద్, దండేపల్లి సిఎఫ్ఎల్ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ బ్యాంకులు సురక్షితమైనవని, ప్రజలు వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు సేవలపై ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, బ్యాంకు ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ వెదురు దినోత్సవం

**జన్నారంలో ఘనంగా వేడుకలు**

బెల్లంపల్లి, : జన్నారం మండల కేంద్రంలో గురువారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు ఎం.ఆర్. నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్ నగర్ కాలనీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సమీపంలో మహేంద్ర జెండాను ఎగురవేశారు. అనంతరం మహేంద్ర సంఘ భవనంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎఫ్.డి.ఓ. రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ప్రపంచ వెదురు దినోత్సవం

చెన్నూరు,: జన్నారం మండల కేంద్రంలో గురువారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేంద్ర సంఘం నాయకులు, కులస్తులు భారీ ప్రదర్శన నిర్వహించారు. రామాలయం నుండి మహేంద్ర సంఘం భవనం వరకు వెదురు కట్టెలు, బుట్టలతో ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక మహేంద్ర భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కమిటీలో చోటు దక్కిన

# నేతలకు ఘన సన్మానం

**- భాజపా ఎస్సీ మొర్చ జిల్లాధ్యక్షులు : సంటి మహేష్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో పదవులు పొందిన నేతలను సిరిసిల్ల జిల్లా బిజెపి నేతలు గురువారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేముల అశోక్,తూళ్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాషా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్‌లను జిల్లా నేతలు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంటి మహేష్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతిఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా ఎదిగిందని, రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. నాయకులు పదవులు పొంది నిర్లక్ష్యం వహిస్తే పార్టీ మనుగడ సవాలవుతుందని, ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే బిజెపి బలోపేతమవుతుందని అన్నారు.వారి వెంట బిజెపి వేములవాడ పట్టణ కార్యదర్శి చిక్కుడు మల్లేశం ఉన్నారు.

## విప్ ఆది శ్రీనివాస్ కు పోలీస్ అధికారుల జన్మదిన శుభాకాంక్షలు - సన్మానం



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం వేములవాడ పోలీస్ అధికారులు ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి,కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించి, హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఎస్సైలు చల్లా వెంకట్రాజం, యెల్ల గౌడ్, రాం మోహన్, ట్రాఫిక్ ఎస్సై రాజు, తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిఎస్ఎఫ్ 19వ ఆవిర్భావ సభను

# విజయవంతం చేయండి



ఓయూ(ప్రశ్న న్యూస్)సెప్టెంబర్ 28న బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే బిఎస్ఎఫ్ 19వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ఆల్ యూనివర్సిటీస్ జాతీయ కోఆర్డినేటర్ పల్లెర్ల సుధాకర్, ఓయూ జెఏసి నాయకులు మిడతల పల్లి విజయ్ లు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో బిఎస్ఎఫ్ జెండావిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరవుతారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జ్ కల్వకుర్తి శ్రీశైలం, రాష్ట్ర కోఆర్డినేటర్ చెవుల కిషన్, రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్,అన్నేపాక గోపాల్, ఫయాజ్, మహేష్, నరేందర్నాయక్, తేజ, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ స్థాయిలో భారత దేశ ప్రతిష్టను పెంచిన వ్యక్తి మోదీ



నాచారం(ప్రశ్న న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా నాచారం డివిజన్ బీజేవైఎం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నడిగోటి బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను ప్రపంచంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్లిన వ్యక్తి మోదీ అని కొనియాడారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పక్షం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల నవీన్ కుమార్, కంటెస్టెంట్ కార్పొరేటర్ అనిత పద్మా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బెక్కరి రవీందర్ రెడ్డి , మల్కా ప్రకాష్, రవికాంత్ నాయుడు, కాటేపల్లి రవీందర్ రెడ్డి, దయానంద గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, వెంకట్ నాయక్, దర్శనాల వెంకటేష్, రాజిరెడ్డి, ఆనంద కుమార్, సురేందర్ స్వామి, వెంకటేశ్వర్లు, కిషోర్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

- డీసీపీ నంద్యాల కోటిరెడ్డి
- 300 ఇళ్లను తనిఖీ చేసి 1000 మంది వివరాలు సేకరించిన సైబరాబాద్ పోలీసులు
- సరైన ధృవపత్రాలు లేని 18 ద్విచక్రవాహనాలు, రెండు కార్లను స్వాధీనం
- మూడు లిక్కర్ కేసులు, రెండు గంజాయి కేసులు నమోదు
- 188 వాహనాలపై పెండింగ్ లో ఉన్న రూ.91 వేల ట్రాఫిక్ చలాన్ల వసూలు
- డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 వాహనాలు సీజ్





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ అద్దాని సత్యనారాయణ ఆధ్వర్యంలో 176 మంది పోలీస్ సిబ్బందితో గురువారం సాయంత్రం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో గల 300 ఇళ్లలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి 1000 మంది వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధృవపత్రాలు లేని 18 ద్విచక్రవాహనాలు, రెండు కార్లను స్వాధీనం చేసుకుని మూడు లిక్కర్ కేసులు, రెండు గంజాయి కేసులు నమోదు చేయగా 188 వాహనాలపై పెండింగ్ లో ఉన్న రూ.91 వేల ట్రాఫిక్ చలాన్లను వసూలు చేయగా డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసినట్లు డీసీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించవద్దన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో డయల్ 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, తెలంగాణ స్టేట్ పోలీస్, ఏఆర్ పోలీస్, ఎస్ఓటి, టాస్క్ ఫోర్స్, ట్రాఫిక్, మహిళా పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

# అరబిందో కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

-భారీ ప్రమాదం సంభవించిన మీడియాని కంపెనీలోకి అనుమతించని యాజమాన్యం

-అరబిందో కంపెనీలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమా

-జరిగిన ప్రమాదంపై అగ్నిమాపక అధికారుల నిర్లక్ష్య వైఖరి

-పరిశ్రమ లోపల మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం

-సుమారు నాలుగు ఫైర్ ఇంజన్లతో పరిశ్రమ లోపల మంటలను అదుపు చేస్తున్న వైనం

-అగ్ని ప్రమాదంపై గోప్యంగా వ్యవహరిస్తున్న పరిశ్రమ యాజమాన్యం

-మీడియాను లోపలకు అనుమతించకపోవడంతో పలు అనుమానాలు





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) వందలాదిమంది కార్మికులు పనిచేస్తున్న కర్మాగారం, చుట్టూ పదుల సంఖ్యలో కంపెనీలు వేలమంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న వందలకోట్ల విలువ చేసే కంపెనీలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన వేల ప్రాణాలు పోయే పరిస్థితి.తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ లో ఎన్నో కంపెనీలు ఉన్నాయి వాటిలో కొన్ని కంపెనీల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారు. అక్కడున్న కంపెనీలపై అధికారులు సరిగా దృష్టి పెట్టకపోవడంతో కొన్ని కంపెనీ యాజమాన్యాలు బాధ్యతారాహిత్యంగా ఇష్టానుసారంగా నడుచుకుంటూ వారి కంపెనీలకే కాక పక్క కంపెనీలు కూడా ప్రమాదంగా మారుతున్నారు. అందుకు ఉదాహరణగా అరబిందో ఫార్మా కంపెనీలో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది దాదాపుగా 5 ఫైర్ ఇంజన్లు వెళ్లి అదుపు చేసే స్థాయిలో అగ్ని ప్రమాదం జరిగింది ఇందుగల కారణాలు యాజమాన్యం మీడియాకు తెలియజేయకపోగా వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన మీడియాను అనుమతించకుండా అడ్డుకుని కంపెనీ లోనికి ఎవ్వరు రాకూడదంటూ మీడియాపై దౌర్జన్యానికి పాల్పడడం గమనార్హం. నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలికి వెళ్లి మంటలను అదుపు చేశారు. మీడియాకు సమాచారం తెలియడంతో కంపెనీ వద్దకు వెళ్లిన మీడియాను అరబిందో కంపెనీ యాజమాన్యం లోనికి అనుమతించలేదు కంపెనీ మేనేజ్మెంట్ సిబ్బంది మాట్లాడుతూ ఇక్కడే పెద్ద ప్రమాదం సంభవించలేదు చిన్న కరెంటు షార్ట్ సర్క్యూట్ అయి కొద్దిపాటి మంటలు చలరేగి కొద్దిపాటి పొగలు అలుముకున్నాయని అంతే దాంతో చుట్టుపక్కల వారు కొద్దిపాటి కంగారుకు లోనయ్యారని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు వారు వచ్చేటప్పటికి మంటలు చాలావరకు అదుపులోకి వచ్చాయి అంటూ వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. మీడియాను లోపలికి అనుమతించకపోవడంలో ఆంతర్యమేమిటో అసలు లోపల ఏం జరుగుతుంది యాజమాన్యం వైపు అనుమానాలకు దారితీస్తుంది. నాయుడుపేట ఎస్సై ఆదిలక్ష్మిని వివరాలు కోరగా ఆమె మాట్లాడుతూ మేము వెళ్లేటప్పటికీ అజ్ఞాత సిబ్బంది మంటలు అదుపు చేశారని. ప్రమాదానికి గల కారణాలు టెక్నికల్ అధికారులు కంపెనీని పరీక్షిస్తున్నారని వాళ్ల దర్యాప్తు అయ్యాక పూర్తి వివరాలు తెలుస్తాయని తెలిపారు.ఈ ఘటనపై పూర్తి వివరాల కోసం అగ్నిమాపక సిబ్బందిని వివరణ కోరగా నాయుడుపేట ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈరోజు జరిగిన ఘటనలో మా పై అధికారులు గూడూరు ఫైర్ ఆఫీసర్ కి పూర్తి అధికారాలు ఇచ్చారని మేము ఏ వివరాలు తెలియచేయలేమని మీకేదైనా వివరాలు కావాల్సి వస్తే గూడూరు ఫైర్ ఆఫీసర్ ని అడగవలసిందిగా సూచించారు.గూడూరు ఫైర్ ఆఫీసర్ రమణయ్య ను వివరాలు అడిగేందుకు ఫోన్లో పలుమార్లు ప్రయత్నించిన ఆయన స్పందించకపోవడం విశేషం.కంపెనీలో పని చేస్తున్న కొంతమంది సిబ్బంది వివరాల మేరకు కంపెనీలో భారీ ప్రమాదమే జరిగిందని ఇందుకు కంపెనీ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి కారణమని ఈ ప్రమాదంలో చాలామంది గాయపడినట్లు వారు తెలియజేశారు.?

ఈ ఘటనలో అధికారులు నిర్లక్ష్య వైఖరి చూస్తే జరిగిన ప్రమాదంపై మరిన్ని అనుమానాలకు దారితీస్తుంది.సిబ్బంది వారి వివరాలు చెప్పేందుకు భయపడుతూ కంపెనీలో జరిగిన ప్రమాదం గురించి ఎవ్వరు ఎక్కడ మాట్లాడకూడదు అంటూ కంపెనీ యాజమాన్యం మేనేజ్మెంట్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని వివరాలు తెలిపినట్లు తెలిస్తే మాకు చాలా ప్రమాదమని మా వివరాలు ఎక్కడ తెలియజేయదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.పై అధికారులు ఈ కంపెనీ పై దృష్టి పెట్టి ప్రమాదాలకు గల కారణాలను కంపెనీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులపై దాడులు చేస్తున్న

# కార్పొరేట్ విద్యాసంస్థలు



తార్నాక(ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని గడ్డి అన్నారం నారాయణ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ విద్యార్థిపై ఫ్లోర్ ఇంచార్జ్ దాడి చేయగా దవడ ఎముక విరిగిందని దీనికి నారాయణ కాలేజీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఇలాంటి దారుణ ఘటనలు చోటు చేసుకోవడం కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిత్యకృత్య మయ్యాయని అన్నారు.గ్రేటర్ హైదరాబాదు పరిధిలో అనుమతులు లేకుండా ఎన్నో జూనియర్ కాలేజీలు నడుస్తున్నాయని కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇంటర్మీడియట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క మాదాపూర్ ప్రాంతంలోనే రెండు కాలేజీలకు అనుమతులు తీసుకొని ఏకంగా 20 కాలేజీలు నడుపుతున్నారని అన్నారు.

## రాజన్న ఆలయ 29 రోజుల హుండీ ఆదాయం రూ.1.21 కోట్లకు పైగా


**- ఆలయ ఈఓ : రమాదేవి**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం 29 రోజుల హుండీ లెక్కింపులో మొత్తం ఆదాయం రూ.1 కోటి 21 లక్షలు 70,150 రూపాయలుగా నమోదు అయింది. మిశ్రమ బంగారం 64.9 గ్రాములు, మిశ్రమ వెండి 7.3 కిలోలుగా లభించిందని ఆలయ ఈఓ రమాదేవి వెల్లడించారు.

హుండీ లెక్కింపులో కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లను ఎస్పీఎఫ్, హోమ్ గార్డులు, అవుట్సోర్సింగ్ సిబ్బంది నిర్వహించారు. శ్రీ శివరామకృష్ణ భజన మండలి కూడా హుండీ కౌంటింగ్ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు.




# టన్నెల్.. సెప్టెంబర్ 19న థియేటర్లలో

తమిళంలో విజయం సాధించిన క్రైమ్-సస్పెన్స్ థ్రిల్లర్ 'టన్నెల్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అథర్వా మురళీ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో లావణ్య త్రిపాఠి కథానాయికగా, అశ్విన్ కాకుమాను విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. రాజు నాయక్ భవ్యంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తెలుగు ట్రైలర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది. ట్రైలర్ చూస్తేనే సినిమా ఇంటెన్స్ యాక్షన్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే, సస్పెన్స్ తో నిండి ఉన్న థ్రిల్లర్ అనే అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా ఈ సినిమాకు సెన్సార్ కార్యక్రమాలు పూర్తియ్యాయి. యూ/ఏ సర్టిఫికేట్ అందుకున్న ఈ చిత్రాన్ని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు. "సినిమా ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. కేవలం థ్రిల్ మాత్రమే కాదు, ఓ మంచి మెసేజ్‌ను కూడా బలంగా ఇచ్చే ప్రయత్నం చేశారు" అని వారు వ్యాఖ్యానించారు. తమిళంలో అథర్వా-లావణ్య కాంబినేషన్ ప్రేక్షకులను ఆకట్టుకున్న తరహాలో, ఇప్పుడు అదే కాంబో తెలుగు ఆడియెన్స్‌ను కూడా అలరించనుంది. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్‌లు, టేకింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు హైలైట్‌గా నిలిచే అవకాశముంది. ఈ చిత్రానికి సంగీతం జస్టిన్ ప్రభాకరన్, సినిమాటోగ్రఫీ శక్తి శరవణన్, ఎడిటింగ్ కలైవానన్ నిర్వహించారు. సెప్టెంబర్ 19న తెలుగు ప్రేక్షకుల కోసం 'టన్నెల్' థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# హీరోయిన్ ఇష్టపడితే..
# చెల్లీ అని పిలిచిన హీరో



ఒక సినిమా కోసం పని చేస్తూ హీరో హీరోయిన్లు ప్రేమలో పడ్డ సందర్భాలు.. పెళ్లి చేసుకున్న కథలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఇద్దరిలో ఒకరు ప్రేమలో పడి.. ఇంకొకరు తిరస్కరించడమో, లేదంటే పట్టించుకోకపోవడమో జరుగుతుంటాయి. ఇలా ముందుకు సాగకుండా ఆగిపోయిన కథలు చాలానే ఉండొచ్చు. అలాంటి కథనే నిన్నటితరం హీరోయిన్, శ్రీదేవి చెల్లెలు మహేశ్వరి జీవితంలో కూడా ఉందట. తెలుగులో 'గులాబి' లాంటి బ్లాక్ బస్టర్ సహా అనేక చిత్రాల్లో నటించిన మహేశ్వరికి.. తమిళంలోనూ అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం తమిళ టాప్ స్టార్లలో ఒకడైన అజిత్‌తో ఆమె రెండు సినిమాల్లో నటించింది. అవే.. ఉల్లాసం, నీసమ్. ఐతే అజిత్‌తో కలిసి నటిస్తున్న సమయంలో అతణ్ని మహేశ్వరి ఇష్టపడిందట. ఐతే తన ప్రేమకథ మొదలే కాకుండా ఎలా ఆగిపోయిందో.. సీనియర్ నటుడు జగపతిబాబు నిర్వహిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' షోలో మహేశ్వరి వెల్లడించింది. "అజిత్ నటుడిగానే కాక వ్యక్తిగతంగానూ ఆయన చాలా ఇష్టం. ఆయన్ని నా క్రష్ కంటే మించి అని చెప్పొచ్చు. ఈ విషయంలో ఒక శాడ్ స్టోరీ ఉంది. ఆయనతో నేను రెండు సినిమాలు చేశాను. అజిత్ గారితో చేసిన రెండో సినిమా అనుకోని కారణాల వల్ల ఆలస్యం అయింది. ఏడాదిన్నర పాటు షూటింగ్ జరిగింది. ఈ రకంగా ఆయనతో ఎక్కువ సమయం గడిపే అవకాశం దక్కింది.



# దిశా పటానీ ఇంటిపై కాల్పులు.. ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులు

బాలీవుడ్ నటి దిశా పటానీ కుటుంబం నివసిస్తున్న బరేలీ సివిల్ లైన్స్‌లోని వారి ఫ్యామిలీ ఇంటిపై కొన్ని రోజుల క్రితం కాల్పులు జరిగిన విషయం పెద్ద కలకలం రేపింది. తెల్లవారుజామున 3.45 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తుపాకులతో కాల్పులు జరిపారు. ఆ సమయంలో దిశా తండ్రి, మాజీ డీఎస్పీ జగదీశ్ సింగ్ పటానీ, ఆమె తల్లి, అక్క ఖుష్బూ ఇంట్లో ఉన్నారు. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పింది. అయితే ఈ ఘటన వెనుక గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ ఉందని స్పష్టమైంది. కాల్పుల విషయాన్ని గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో స్వయంగా బయటపెట్టారు. దిశా, ఆమె అక్క కొన్ని మతపరమైన ప్రముఖులపై వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఈ దాడి చేశామని తెలిపాడు. అతని పోస్టులో స్పష్టమైన బెదిరింపులు ఉండగా, తన నెట్‌వర్క్‌కు చెందిన అనేక మందిని ట్యాగ్ చేయడం గమనార్హం. దీంతో కేసు మరింత సీరియస్ గా మారింది. ఈ నేపథ్యంలో, గాజియాబాద్‌లోని ఒక ఆపరేషన్‌లో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్, ఢిల్లీ పోలీసుల క్రైమ్ ఇంటెలిజెన్స్ యూనిట్ కలిసి జరిపిన ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులు రవీంద్ర (రోహ్‌టక్), అరుణ్ (సోనిపట్)పై ముట్టడి చేశారు. వారు పోలీసులపై కాల్పులు జరపడంతో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ దాడిలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించిన వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనా స్థలంలో పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. గ్లాక్ పిస్టల్, జిగానా పిస్టల్, అనేక లైవ్ కార్ట్రిడ్జ్‌లు పట్టుబడ్డాయి.

# 'సుందరకాండ'
## డిజిటల్ ఎంట్రీకి తేదీ లాక్




టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన "సుందరకాండ" చిత్రం ఆగష్టు 27న గ్రాండ్ గా విడుదల అయ్యింది. ఈ సినిమాకి విడుదలైన అన్ని చోట్ల మిశ్రమ సమీక్షలని అందుకుంది. ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రోహిత్ సరసన వృతి వాఘని కథానాయికగా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్ ఆమె తల్లిగా నటించారు. ఈ సినిమా యొక్క డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ని జియో హాట్ స్టార్ సొంతం చేసుకుంది. తాజాగా ఇప్పుడు, ఈ చిత్రం సెప్టెంబర్ 23న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడలో ప్రసారానికి అందుబాటులోకి రానున్నట్లు స్ట్రీమింగ్ ప్లాట్ఫారం ప్రాకటించింది. ఈ విషయాన్ని తెలియజేసేందుకు డిజిటల్ ప్లాట్ఫారం సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, అభినవ్, సత్య, లక్ష్మి, సునైనా కీలక పాత్రలు పోషించనున్నారు.

ఈ చిత్రానికి సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత కాగా, రాజేష్ పెంటకోట ప్రొడక్షన్ డిజైనర్, రోహన్ చిల్లాలే ఎడిటర్ గా ఉన్నారు. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, ప్రదీష్ ఎమ్ వర్మ చిత్ర విజువల్స్‌ను సంగ్రహించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి మరియు రాకేష్ మహంకాళ్ళ త్రయం ఈ సినిమాని నిర్మించారు.

# కూలీ దెబ్బ లోకేష్‌కు గట్టిగా తాకిందే..




ఈ మధ్య కాలంలో విపరీతమైన హైప్ తెచ్చుకుని.. ప్రేక్షకులను అత్యంత నిరాశకు గురి చేసిన చిత్రం అంటే.. కూలీ అనే చెప్పాలి. గత నెల ఇండిపెండెన్స్ డే వీకెండ్లో భారీ అంచనాల మధ్య వచ్చిన 'కూలీ' సినిమా మంచి ఓపెనింగ్స్ అయితే తెచ్చుకుంది కానీ.. ఆ తర్వాత నిలబడలేకపోయింది. రిలీజ్ ముంగిట ఉన్న హైప్ వల్లే ఆ సినిమాకు చెప్పుకోదగ్గ వసూళ్లు వచ్చాయి. లేకుంటే పెద్ద డిజాస్టర్ అయ్యుండేది. కంటెంట్ పరంగా చూస్తే అది డిజాస్టర్ కావాల్సిన సినిమానే. కూలీ చూశాక చాలామంది లోకేష్ కనకరాజ్ ఓవర్ రేటెడ్ డైరెక్టర్ అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీని కంటే ముందు అతను తీసిన లియో సినిమా కూడా అంచనాలకు చాలా దూరంలో నిలిచిపోయింది. ప్రోమోలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది హైప్ తీసుకురావడం తప్ప.. కంటెంట్ మీద అతను దృష్టిపెట్టట్లేదనే విమర్శలు ఈ రెండు చిత్రాల తర్వాత బలపడ్డాయి. కూలీ విడుదలకు ముందు లోకేష్ ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి అనేక ఊహాగానాలు వినిపించాయి. సూపర్ స్టార్ రజినీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ కాంబినేషన్లో మల్టీస్టారర్ అని.. ఆమిర్ ఖాన్‌తో సూపర్ హీరో మూవీ అని.. రోలెక్స్ పాత్ర మీద సినిమా అని.. ఖైదీ-2 అని.. ఇలా పెద్ద లిస్టే ప్రచారంలోకి వచ్చింది. కానీ కూలీ రిలీజ్ తర్వాత కథ మారిపోయింది. ముందుగా ఆమిర్‌తో లోకేష్ సినిమా క్యాన్సిల్ అనే న్యూస్ బయటికి వచ్చింది. తాజాగా రజినీ, కమల్ సినిమా కూడా అతడి చేజారినట్లే కనిపిస్తోంది. తమ కలయికలో సినిమాను ఖరారు చేస్తూ.. దర్శకుడెవరన్నది మాత్రం ఫిక్స్ కాలేదని తేల్చేశాడు రజినీ. ఇక రోలెక్స్ సినిమా సంగతి ఎప్పుడూ డోలాయమానమే. దాని గురించి లోకేష్ అప్పుడప్పుడూ హైప్ ఇవ్వడమే తప్ప.. కాంక్రీట్‌గా ఆ సినిమా గురించి ఏ న్యూస్ లేదు. ఖైదీ-2 గురించి ఊరిస్తూనే ఉన్నాడు తప్ప అదీ ముందుకు వెళ్లట్లేదు.

# ఒక్క మీమ్‌తో తెలుగులో స్టార్ స్టేటస్



వీటీవీ గణేష్.. తమిళంలో పాపులర్ కమెడియన్. నాలుగేళ్ల ముందు వరకు తన గురించి మన వాళ్లకు పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు తెలుగులో స్టార్ కమెడియన్లతో సమానంగా సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటికే సంక్రాంతికి వస్తున్నాం సహా అనేక హిట్ సినిమాల్లో వీటీవీ గణేష్ నటించాడు. ఆయనకు తెలుగులో ఇంత డిమాడ్ రావడానికి కారణం బీస్ట్ అనే ఫ్లాప్ మూవీ కావడం విశేషం. ఈ చిత్రంతోనే గణేష్ సోషల్ మీడియాలో ఎక్కడలేని పాపులారిటీ సంపాదించాడు. మన తెలుగు వాళ్లకు కూడా చేరువ అయిపోయాడు. తన పేరు కూడా తెలియకుండానే మన వాళ్లు ఆయన్ని మీమ్స్ ద్వారా సెలబ్రేట్ చేయడం మొదలుపెట్టారు. ఆ చిత్రమే.. బీస్ట్. ఈ సినిమాలో ఒక సన్నివేశంలో ఎవడ్రా నువ్వు ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావు అంటూ ఒక డైలాగ్ చెబుతాడు వీటీవీ గణేష్. అది పాపులర్ మీమ్ అయిపోయింది. మీమ్స్ క్రియేట్ చేయడంలో, వాటిని సందర్భానుసారంగా వాడడంలో, మీమ్ లాంగ్వేజ్‌లో మాట్లాడ్డంలో తెలుగు వాళ్లకు మించిన వాళ్లు ఎవ్వరూ ఉండరు. బీస్ట్ మూవీలో వీటీవీ గణేష్ చెప్పిన ఒక్క డైలాగ్‌తో మీమ్స్ మోత మోగిపోయాయి. ఆ పాపులారిటీతోనే తెలుగులో గణేష్ అవకాశాలు అందుకున్నారు. తెలుగు వాళ్లు తనను ఎంతగా ఆదరిస్తున్నారనే విషయాన్ని కిస్ అనే తమిళ సినిమా ప్రమోషనల్ ఈవెంట్లో వీటీవీ గణేష్ పంచుకున్నారు. బీస్ట్‌లో ఆ పాపులర్ మీమ్ డైలాగ్‌ను సతీష్ అనే నటుడితో చెబుతాడు గణేష్. అతను కిస్ మూవీలోనూ ఆయనతో కలిసి నటించాడు. సతీష్‌తో తాను చెప్పిన డైలాగ్ తెలుగులో తనకు ఊహించని ఫాలోయింగ్ సంపాదించిందని.. ఇప్పుడు పెద్ద పెద్ద తెలుగు స్టార్లతో కలిసి పదికి పైగా సినిమాలు చేస్తున్నానంటే ఆ డైలాగే కారణమని.. తెలుగు ఆడియన్స్ తనను సొంత వాడిలా చూస్తున్నారని వీటీవీ గణేష్ పేర్కొన్నాడు. ఈ సందర్భఃగా తెలుగు డైరెక్టర్లు ఎంతో ప్యాషనేట్‌గా సినిమాలు తీస్తారని వీటీవీ గణేష్ కొనియాడాడు.

# 'భద్రాకలి' కర్ణాటక థియేటర్ రైట్స్‌ని
## సొంతం చేసుకున్న ప్రముఖ బ్యానర్



కోలీవుడ్ నటుడు - దర్శకుడు - మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఆంటోనీ తన రివర్టింగ్ మరియు గ్రిప్పింగ్ ఎంటర్టైనర్లకు ప్రసిద్ధి చెందారు. అతను అరుణ్ ప్రభు దర్శకత్వంలో 'షతి తిరుమగన్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రం విజయ్ ఆంటోనీ యొక్క 25 ఫిల్మ్. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా యొక్క ప్రమోషనల్ కంటెంట్ కి భారీ స్పందన లభిస్తుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క కర్ణాటక థియేటర్ రైట్స్‌ని ఖ=+ స్టూడియోస్ బ్యానర్ సొంతం చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసారు. ఈ సినిమా సెప్టెంబర్ 19న విడుదల కానుంది. ఈ చిత్రంలో వాఘా చంద్రశేఖర్, సునీల్ కృపలాని, సెల్ మురుగన్, ట్రిప్టి రవీంద్ర, మరియు మాస్టర్ కేశవ్ కీలక పాత్రల్లో ఉన్నారు. సినిమాటోగ్రఫీ మరియు బిజిఎంలను వరుసగా షెల్లీ కాలిస్ట్ మరియు విజయ్ ఆంటోనీ నిర్వహిస్తున్నారు. స్రవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

## ఓయూలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస జన్మదిన వేడుకలు



ఓయూ(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజ్ వద్ద కేక్ కట్ చేసి, ఓయూలో పని చేసే కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కను నాటారు.కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ రానున్న రోజుల్లో మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కొత్తపల్లి తిరుపతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆది శీనన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో పుట్టడం ఆ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు.

## పొన్నం ప్రభాకర్ ను కలిసిన రావుల గోపి గౌడ్



తల్లాడ, సెప్టెంబర్ 18 (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు, జిల్లా గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ కలిశారు. గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్ప గుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గోపి గౌడ్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు



తల్లాడ, సెప్టెంబర్ 18 (ప్రశ్నన్యూస్) నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట అసోసియేట్ డీన్, డా జె హేమంత కుమార్, డా.కె రవి కుమార్, డా.శిరీష సూచించారు. ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ద్వారా పంపిణీ చేసిన డబ్ల్యూజిఎల్ 44, సిద్ధి వరినీ క్షేత్ర సందర్శనను గురువారం వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఎఈవో త్రివేణి లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధ్యం అవుతాయన్నారు. వరిలో ఆశిస్తున్న బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని, తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఎరువులు వేయడం ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, షేక్ మైనుద్దీన్ పాల్గొన్నారు

## యువతే బలం - అభివృద్ధే లక్ష్యం దిశగా ఆది ప్రయాణం

- యూత్ కాంగ్రెస్ అట్టహాసం - ఘనంగా విప్ ఆది జన్మదిన వేడుకలు
- 200 బైక్ ర్యాలీతో పట్టణం సందడి - అంబరాన్ని అంటిన సంబురాలు
- యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం అభివృద్ధికి శాశ్వతంగా సేవలు అందిస్తూ నిండు నూరేళ్ల ప్రజా ప్రతినిధిగా కొనసాగాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు యూత్ కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిప్పాపూర్ నుంచి కోరుట్ల బస్‌స్టాండ్ వరకు 200 మంది యువకులతో అద్భుతమైన బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబరాన్ని అంటేలా వేడుకలు జరిపారు.

**- ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అట్టహాసంగా వేడుకలులి**
**- 200 మంది యువకులతో తిప్పాపూర్ నుండి కోరుట్ల వరకు బైక్ ర్యాలీ**
**- రాష్ట్రంలో అత్యున్నత పదవులకు ఎదగాలని న్యాత నవీన్ ఆకాంక్ష**
**- నియోజకవర్గం యువతతో భవిష్యత్తు ప్రయాణం కొనసాగాలని పిలుపు**

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు న్యాత నవీన్ మాట్లాడుతూ, "ప్రజల నమ్మకాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్న ఆది శ్రీనివాస్ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు.అనంతరం జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన ఘనమైన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, నేతలు, పెద్ద సంఖ్యలో యువ కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు - సన్మానం

- బోయినిపల్లి మండల మున్నూరుకాపు సంఘం ప్రధానకార్యదర్శి : అమిరిశెట్టి భూమిరెడ్డి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం బోయినిపల్లి మండల మున్నూరుకాపు సంఘం ప్రధానకార్యదర్శి అమిరిశెట్టి భూమిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా తో ఘనంగా సన్మానించి, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.విప్ ఆదికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలోతడగొండ తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్, గుండన్నపల్లి మాజీ ఉపసర్పంచ్ రాధా- అంజయ్య,జయపూరి సుధాకర్, తదితరులు ఉన్నారు.

## భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా ఏనుగు నరసింహారెడ్డి కావడం హర్షణీయం





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్న ప్రముఖ కవి, రచయిత, సాహిత్య విమర్శకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా నియామకం కావడం చాలా సంతోషకరమైన విషయం అని జై భారత్ సాహితీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అమీనా కలందర్, ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శిగా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల నిర్వహణ లో సాహిత్య పరిషత్ పూర్వ తొలి అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి, తో కలిసి వీరు చేసిన కృషి అమోఘం అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కంటోన్మెంట్ నీటి కేంద్రాల్లో బుడద మోరాయిస్తున్న మిషిన్లు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న బాలంరాయ్ పంపు హౌస్ లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరుతో పాటు బుడద చేరడంతో పంపు సెట్లు మోరయిస్తున్నాయి.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది.బోర్డువాటర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్ రెండు రోజుల పాటు నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడిందన్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు కంటోన్మెంట్ బాలంరాయ్ పంప్ హౌస్ నీట మునిగింది,పంప్ హౌస్ లోకి భారీగా వరద నీరు చేరడంతో విద్యుత్ మోటార్లు నీట మునగడంతో బోర్డ్ అధికారులు మోటార్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు,అక్కడ పెద్ద ఎత్తున మరమ్మతులు ప్రారంభించారు దీనితో రెండు రోజుల వరకు నీటి సరఫరాను నిలిపి వేస్తున్నట్టు అధికారులు తెలియజేశారు,దీనిపై స్పందిస్తూ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ బలంరాయి పంప్ హౌస్ ను సందర్శించి నీట మునిగిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేసి రేపటిలోగా నీరు అందించే ప్రయత్నం చేయాలని అధికారులను సూచనలు చేశారు.ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ సూపరిండెంట్ రాజ్ కుమార్ కి ఇంజనీర్ శశాంక్ కి సలహా సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా స్పోక్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్,బిజెపి వార్డ్ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువాల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా ఆది జన్మదిన వేడుకలు



వేములువాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువాల మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి,ఆది శీనన్న నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి తోడ్పడేందుకు భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుద్దాల కైలాసం,బుర్ర నారాయణ,గుర్రం చంద్రయ్య,రణధీర్ రెడ్డి, గోవర్ధన్,గుర్రం శ్రీనివాస్,అశోక్, దేవయ్య, పరుశురాం, లింగయ్య, జాల పరుశురాం,బాబు,రాములు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి పేద ఇండ్లల్లో పేరుకు పోయిన బుడద



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా మారిన ప్రజల జీవన శైలి,వర్షాలకు దెబ్బతిన్న పలు కాలనీలను బస్తీలను ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు. ముఖ్యంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150 డివిజన్ అంబేద్కర్ నగర్,వార్డు5 ఏఓసి అపార్ట్‌మెంట్ రెసిడెన్స్,వాసవి కాలనీ,గృహలక్ష్మి కాలనీ, వార్డు4 లక్ష్మీ నగర్,పికెట్ సుబ్బారావు కాలనీలు వర్షానికి బాగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.అలాగే పలు నాలాలు కాలం చెల్లినవి కాబట్టి ప్రస్తుతం వాటి పరిస్థితి చాలా దయనీయంగా తయారైంది.కాలనీలోని ఇండ్లలోకి,అపార్టు మెంట్ సెల్లార్లలోకి నీరు చేరింది.రోడ్లు కూడా బాగా దెబ్బతిన్నాయి, రోడ్లపై ఇసుక మట్టి చేరి వాహనాలకు ఇబ్బందులు పడుతున్నారు.ఈ ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక అధికారులతో కలిసి దెబ్బతిన్న నాలాలు,రోడ్లను పరిశీలించారు.ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న బాధితుల ఇండ్లను కూడా పరిశీలించారు.ప్రజలతో మాట్లాడి వారి బాధలను తెలుసుకున్నారు.పరిస్థితిని సమీక్షించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు.త్వరలోనే పరిస్థితిని బాగు చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.

## ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోయినిపల్లి మండల కాంగ్రెస్ నేతలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,డిసిఎంఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూర్వ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాలికలలో రక్తహీనత లేకుండా జాగ్రత్తగా ఉండాలి

- డా ఆకుతోట శ్రీనివాస రెడ్డి
-నర్సింగాపూర్ లో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఐఎంఏ
-ఆరోగ్య కరమైన మహిళా సాధికారత కుటుంబ ప్రచార కార్యక్రమం




జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య కరమైన మహిళా సాధికారత కుటుంబ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సింగాపూర్ గ్రామంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.శారీరక, మానసిక ఆరోగ్యంతోనే విద్యార్థులు విద్యలో రాణించవచ్చని ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ప్రెసిడెంట్ డా హేమంత్, ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస రెడ్డి ,కోశాధికారి డా కోటగిరి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సింగాపూర్ గ్రామంలో ఐఎంఏ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు అనీమియా వైద్య పరీక్షలు నిర్వహించారు.విద్యార్థుల శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని ముఖ్యంగా బాలికలలో రక్తహీనత సంబంధిత సమస్యలు లేకుండా ఆరోగ్య పరిరక్షణ జరగాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల 62 మంది బాలికలకు అనీమియా పరీక్షలను నిర్వహించడం జరిగింది ఇందులో దాదాపు 46 మంది విద్యార్థినులకు రక్తహీనతతో బాధపడుతున్నట్టు గుర్తించారు. వీరికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఒక మాసం సరిపడు మందులను అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీలత, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మోర సుమన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుక్కోవేల నరేంధర్, ఉపాధ్యాయ బృందం సమన్వయపరిచారు.

## పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

-శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల ఉద్యోగ సంఘం



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ ను ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జారీ చేసారు. పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ సస్పెండ్ కావడంతో, మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న ఆనంద్ కుమార్ ను పెగడపల్లి ఫుల్ అడిషనల్ ఛార్జ్ తహసీల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆనంద్ కుమార్ కు జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ అధికారుల ఉద్యోగ సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రాఫిక్‌తో నగర జీవితం నరకప్రాయం

- నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేనా.?
- నిర్వీర్యమైన ట్రాఫిక్ పోలీసింగ్ వ్యవస్థ
- యూనిఫాం ఫోటోగ్రాఫర్లుగా ప్రభుత్వానికి ఆధాయ వనరులుగా మారిన ట్రాఫిక్ పోలీసింగ్ యంత్రాగం
- విచ్చల విడిగా ఫూట్ పాత్ లు, రోడ్ల ఆక్రమణలు
- రోడ్లపై వారాంతపు సంతలతో సమస్యమరింత జఠిలం
- రేడ్లపై సంతల నిర్వాహణకు అనుమతులు ఎలా ఇస్తున్నారు
- సంతలతో రోడ్లపైనే వాహణాల పార్కింగ్ తో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- వారాతంపు సంతలను అందరికి అనువైన ప్రదేశంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి
- యూటర్న్ లతో నరకయాతన - ప్రమాధాలకు కేంద్రాలు
- రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ పై చర్యలేవి.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రోడ్లపై జరిగే వారాంపు సంతలు, రోడ్డును ఆక్రమించే వ్యాపారాలు, అస్తవ్యస్తమైన వాహణాల పార్కింగ్. ఫూట్ పాత్ అక్రమణల వంటి పలు కారణాలతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడమేకాక ప్రమాధాలబారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు వివిధ కారణాలతో నగరానికి వేలాది మంది వస్తుండంతో నగర ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమై వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారడంతో సమస్య మరింత జఠిలమైంది. దీనికి తోడు ఫూట్ పాత్ లు, రోడ్లు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదరవుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన కూడళ్లలో సమస్య మరింత జఠిలంగా మారింది. రోడ్డును అక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాదచారులు కూడా నడవలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో ప్రధాన కూడళ్లలో పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రద్దీని నివారిస్తు, రోడ్లపై వాహనాలు నిలుపకుండా చూసేవారు. కాని ప్రస్తుతం ఈ పరిస్థితి లేదు. ఇది చాలదన్నట్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించి రోడ్లపై వారంతపు సంతల నిర్వాహిస్తుండడంపై జీవెచ్ఎంసీ కమీషనర్, తో పాటు నగర శివారు ప్రాంతాల మున్సిఫల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటిల కమీషనర్లు చోధ్యం చూడడం గమనార్హం. ప్రజలకు ఇబ్బందులు సృష్టింస్తు రోడ్లపై నిర్వహిస్తున్న వారాంతపు సంతల సమస్య మరింత ఎక్కువగా పెరిగిపోయింది. రోడ్లపై సంతలు నిర్వహిస్తుండడతో వ్యాపారులు తమ ఉత్పత్తులను రోడ్లపైనే పెట్టి విక్రయాలు చేస్తుండడం, వినియోగదారు తమ వాహణాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండడంతో రోడ్లపై ప్రయాణించే వాహణాలకు ఇబ్బందికరంగా మారి ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారిందని, రోడ్లపై సంతలు నిర్వాహించేందుకు సంబందిత అధికారులు ఎలా అనుమతులిస్తున్నారని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్లపై సంతల నిర్వహణను నిషేధించి రోడ్డు నిబందనలను పటిష్టవంతంగా అమలయేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ధ్యాసంతా ఫోటోలు తీయడం పైనే...

నగరంలో అస్తవ్యస్థమైన ట్రాఫిక్ సమస్యను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు, సమస్యను గాలికి వదిలి యూనిఫాం ఫోటోగ్రాఫర్లుగా అవతారమెత్తి కెమెరాలతో ప్రభుత్వానికి ఆధాయవనరులుగా మారడం



శోచనీయం. అయితే ఫోటోలను తీసి పైన్లు వేస్తు, ముక్కుపిండి వసూలు చేస్తున్నప్పటికి ఎంత మేరకు సమస్య పరిష్కారమవుతుందో సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ట్రాఫిక్ నియంత్రనే లక్ష్యంగా పనిచేస్తున్న ఒక పటిష్టవంతమైన వ్యవస్థను నిర్వీర్యంచేసి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయంపై పునః పరిశీలించి ఫోటోగ్రాఫర్లుగా మారిన ట్రాఫిక్ సిబ్బంది సేవలను ప్రణాళికా బద్దంగా ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### విచ్చలవిడిగా రేసులు - రాంగ్ రూట్ డ్రైవింగ్ లు..

ట్రాఫిక్ సిగ్నల్స్ స్థానంలో యూటర్న్ వ్యవస్థను ప్రవేశ పెట్టి అమలుచేసిన గత పాలకులు రోడ్లపై ప్రయానించే వాహణధారులు, పాధాచారుల రక్షణను విస్మరించారు. ట్రాఫిక్ నిబందనలననుసరించి యూటర్న్ అమలుతో ప్రమాధాల రేటు పెరగడమే కాక మరణాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగినట్లు పలు సర్వేల ఫలితాలు వెల్లడిస్తున్నాయి. ఎవరికోసం ఈ యూటర్న్ లు, ఎందుకోసం అమలు చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాధకరంగా వాహణాలను నడుపుచు యూటర్న్ ల వద్ద తోటి వాహణధారులకు తీవ్ర అసౌకర్యాన్ని కల్పిస్తు, ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో సంబందింత అధికారులు స్పష్టంచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### నగర నడిబొడ్డున రేసింగ్ లు..

నరగంలోని అత్యంత రద్దీగా ఉండే అమీర్ పేట్, మైత్రివనం, ఎస్.ఆర్.నగర్ తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారిపై చెవులకు చిల్లులు పడే శబ్దంతో టూవీలర్ వాహణాలను నడుపుచు, రోడ్రపై ప్రయానించే వారిని భయభ్రాంతులతో గగ్గుర్పాటుకు గురిచేస్తు రేసింగ్ లు చేస్తుండగా, యూటర్న్ ల వద్ద నిర్లక్ష్యపు రాంగ్ రూట్ డ్రైవింగ్ లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ట్రాఫిక్ సిబ్బంది వ్యవహారశైలి నిమ్మకు నీరెత్తినట్లుగా మారడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులను సమాయత్తం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాల్వలను తలపిస్తున్న డ్రైనేజీ నీరు

- ఎక్కడ చూసినా రోడ్లపై డ్రైనేజీ మురిగినీరే
- సమస్య ను తీర్చడంలో నిర్లక్ష్యంగా జలమండలి మేనేజర్లు
- సికింద్రాబాద్ నియోజకవర్గంలో రోడ్లపై పొంగిపొర్లుతున్న మ్యాన్ హెూల్స్
- సమస్యలపై పట్టింపు లేని కార్పొరేటర్లు
- మురిగినీరుతో రోగాలు వస్తాయని స్థానికుల, వాహనాదారుల ఆందోళన



**అడ్డగుట్ట (ప్రశ్న న్యూస్)** నగరంలో పడుతున్న వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. రోడ్లపై ఎక్కడ చూసినా డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్న జలమండలి అధికారులు మాత్రం నిమ్మకు



నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ పరిధిలో రహదారి వెంట ఎమ్మార్వో ఆఫీసు వెళ్లే దారిలో డ్రైనేజీ పొంగి వాహనాదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ విషయంపై మేనేజర్ స్పందించకపోవడంతో మురుగునీరు రోడ్లపై ఏరులై పారుతుంది. దీనితో అంటూ వ్యాధులు వ్యాపిస్తాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిశీలించి వెంటనే తీర్చవలసిన కార్పొరేటర్ పత్తాలేరని సికింద్రాబాద్ నియోజకవర్గంలో కార్పొరేటర్లకు ప్రజల సమస్యను పట్టించుకునే తీరికలేదు మనకు ఏం లాభం అన్నదానిపైనే వాళ్ల ఆలోచన ఉందని చిన్నచిన్న పనులు చేసి ఎంతో చేసినట్లుగా సోషల్ మీడియాలో హంగామా చేయడం తప్ప ప్రజల సమస్యలు ఎక్కడ తీర్చడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జలమండలి ఉన్నతాధికారులు స్పందించి నగరంలో వర్షం వచ్చినప్పటినుండి డ్రైనేజీ సంబంధించిన మ్యాన్ హెూల్స్ ను వెంటనే క్లియర్ చేస్తే రోడ్లపై మురుగునీరు పారకుండా సమస్య పూర్తిగా తగ్గుతుందని కోరుతున్నారు.

# మీ అవినీతికి నిదర్శనం ఇదే

- విధుల్లో టౌన్ ప్లానింగ్ ఎసిపి బాల శ్రీనివాస్ నిర్లక్ష్యం
- అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో ఏసిపి పూర్తిగా విఫలం
- సారుకు కోర్టు కేసులు అంటే భయం, అక్రమ నిర్మాణాలంటే ఇష్టంమా.?
- అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వాలంటే కూడా బద్ధకమే
- నోటీసులు ఇవ్వడం వరకే నా.. చర్యలు తీసుకోరు.
- ఏసిపి బాల శ్రీనివాస్ వచ్చాకే మల్కాజిగిరిలో అంతులేని అక్రమ నిర్మాణాలు
- రిటైర్మెంట్ కు దగ్గరలో ఉన్న నాకెందుకు రిస్క్ అంటూ డ్యూటీ చేయడం మానేశారుగా.?
- అక్రమ నిర్మాణాల పైన వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి ఏవి.?
- పత్రికలో వచ్చిన కథనాలపై ఏసీపీ బాల శ్రీనివాస్ చర్యలు తీసుకోరు ఎందుకో.?
- జోనల్ కమిషనర్, జోనల్ సిపి లు మల్కాజ్గిరి సర్కిల్ అవినీతిపై మౌనం ఎందుకు.?






మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) డ్యూటీకి వచ్చామా జీతం తీసుకున్నామా అన్నట్టుగా మారింది మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఎసిపి బాల శ్రీనివాసరావు పనితీరు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీకి పోయామా, జీతం తీసుకున్నామా అనే ధోరణితో ఆయన పనిచేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వడం వరకే నా పని. వాటిపై చర్యలు తీసుకోవడం అనే విషయం ఉన్నతాధికారులది అంటూ తన విధుల పట్ల పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు. ప్రతినెల ప్రభుత్వం నుండి తాను తీసుకుంటున్న జీతానికి ఏమాత్రం న్యాయం చేయడం లేదంటే కచ్చితంగా నమ్మి తీరాల్సిందే. తన విధుల పట్ల తాను నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా తన కింది స్థాయి సిబ్బందిని కూడా సక్రమంగా విధులు నిర్వహించకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఏసీపి బాల శ్రీనివాసరావు కింద పనిచేస్తున్న టి పి ఎస్,చైన్ మెన్ లు, నాక్ ఇంజనీర్లు సారు పెట్టే ఆంక్షల కారణంగా తమ విధులను సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోడు వేరేవాళ్లు తీసుకుంటా అంటే తీసుకొనివరు ఎందుకో ఆయనకు అక్రమ నిర్మాణాలు అంటే అంత ప్రేమ మాటల్లో ఉన్న నిజాయితీ చేతులలో ఎక్కడ కనిపించని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోమంటే ఏదో ఏదో చెప్పడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ నోడల్ అధికారి కావడంతో ఇద్దరూ కలిసి అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లు గడిస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని ఇతనిపై ఏసీబీ అధికారులు విజిలెన్స్ విచారణ చేస్తే ఈయన అవినీతి అక్రమాల చిట్టా బయటపడుతుందని ఈ అధికారి వల్ల ప్రభుత్వానికి ఎన్ని కోట్ల నష్టం వచ్చిందో తెలుస్తుందని స్థానిక రాజకీయ నాయకులు కోరుతున్నారు.

### విధుల పట్ల పూర్తి బాధ్యత రాహిత్యం..

ఏసీపీ బాల శ్రీనివాస్ మల్కాజ్గిరి సర్కిల్ రావడంతోనే అక్రమ నిర్మాణాలకు ప్రాణం వచ్చినట్లు అయ్యింది. నోటీసులు ఇవ్వడం కిందిస్థాయి సిబ్బందితో సెటిల్మెంట్లు చేయించుకొని తెలియకుండా కావలసింది తీసుకోవడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఏకంగా అక్రమ షెడ్లు జరుగుతుంటే మేము నోటీసులు ఇచ్చినం మాకు తెలుసు అంటూ బుకాయింపడం తప్ప కూల్చిన దాఖలాలు లేవని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అధికారి వచ్చిన తర్వాత మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని ఇక షెడ్ల పరిస్థితి మరి దారుణంగా మారిందని వాళ్లకు సలామంటూ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారు. నోటీసులు కూడా ఇవ్వకుండా చూడడం ఈయనకు విన్నుతో పెట్టిన విద్యగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంతోమంది అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన ఎసిపి బాల శ్రీనివాస్ అసలు స్పందించరని



ఇలాంటి బాధ్యతారాహిత్యం గల అధికారులు ఉంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ఎలాంటి ఉపయోగం లేదని అక్రమ నిర్మాణాలను ఆపవలసిన బాధ్యతను కూడా విస్మరించి ప్రభుత్వం ఇచ్చే జీతం తీసుకుంటున్నారు అంటే వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.

### జోనల్, డిప్యూటీ కమిషనర్ ఎందుకు స్పందించరు.?

మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ మల్కాజ్గిరి సర్కిల్




డిప్యూటీ కమిషనర్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ నిర్మాణాలలో ఉన్నత అధికారులకు వాటా ఉందా.? అందుకోసమే ప్రజల ఫిర్యాదు చేసిన, పత్రికలో కథనాలు వచ్చిన స్పందించడం లేదా అంటూ ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్ కార్పొరేటర్ కూడా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన ఎసిపి బాల శ్రీనివాస్ పట్టించుకోకపోవడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే ఏసీపీ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్లను కూల్చకుండా రక్షిస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అధికారులపై తక్షణమే జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నేను ఎవరినీ కించపచర్చలేదు

**- అన్ని మతాలను గౌరవిస్తాను**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రదేశ్‌లోని ఖజురహో ఆలయంలో శిరస్సు లేని పురాతన విష్ణుమూర్తి విగ్రహం పునరుద్ధరణకు సంబంధించిన పిటిషన్‌పై తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ గురువారం స్పందించారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, ఎవరి మనోభావాలను దెబ్బతీయడం తన ఉద్దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబర్ 16న ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, ఇది పురావస్తు శాఖ (ఏఎస్ఐ) పరిధిలోని అంశమని తేల్చిచెప్పింది. ఈ సందర్భంగా పిటిషనర్‌తో మాట్లాడుతూ, "మీరు విష్ణుమూర్తికి పరమ భక్తుడినని అంటున్నారు కదా. పరిష్కారం కోసం దేవుడినే వెళ్లి ప్రార్థించండి" అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు హిందూ మనోభావాలను కించపరిచేలా ఉన్నాయంటూ సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది.ఈ నేపథ్యంలో గురువారం కోర్టులో ఈ అంశం ప్రస్తావనకు రాగా, జస్టిస్ గవాయ్ వివరణ ఇచ్చారు. "నేను అన్ని మతాలను గౌరవిస్తాను. ఇదంతా సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం" అని ఆయన అన్నారు. ఈ సమయంలో కలుగజేసుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీజేఐకి మద్దతుగా మాట్లాడారు. సోషల్ మీడియాలో కొన్ని సంఘటనలకు అసాధారణమైన స్పందనలు వస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ప్రతి చర్యకు సమానమైన ప్రతిచర్య ఉంటుందని న్యూటన్ సూత్రం చెబుతుంది. కానీ ఇప్పుడు ప్రతి చర్యకు సోషల్ మీడియాలో అసమానమైన ప్రతిచర్య కనిపిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.మధ్యప్రదేశ్‌లోని యునెస్కో గుర్తింపు పొందిన ఖజురహో ఆలయాల సముదాయంలోని జవారి ఆలయంలో ఏడడుగుల విష్ణుమూర్తి విగ్రహం శిరస్సు లేకుండా ఉంది. మొఘలుల దండయాత్రల సమయంలో ఈ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా దాన్ని పునరుద్ధరించలేదని రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విగ్రహాన్ని పునరుద్ధరించకపోవడం భక్తుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించేందుకు కోర్టు నిరాకరించింది.

# ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

**- బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు**



అమరావతి (ప్రశ్న న్యూస్) కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది" అని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588